# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 59 | హైదరాబాద్ | శనివారం 16-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

జమ్మూ 'క్లౌడ్ బరస్ట్' ఘటన.. 60కి చేరిన మరణాలు

## నేటి భారతం...

- నీకు మొదటి విజయం సిద్ధించిన తరువాత
- ఎప్పుడూ అలసత్వం ప్రదర్శించకూడదు..
- ఎందుకో తెలుసా నీ రెండవ విజయంలో నువ్వు
- కనుక ఓడిపోయావంటే.. నువ్వు సాధించిన
- మొదటి విజయం ఏదో అదృష్టం కొద్దీ వచ్చిందని
- నిన్ను విమర్శించడానికి చాలా మంది ఉంటారు..
- అందుకే ఎవరికీ అవకాశం ఇవ్వకు..
- ఎప్పుడూ విజయం వరించిందని గర్వపడకు..
- తొలి మెట్టు ఎక్కిన తరువాత రెండవ మెట్టు
- ఎక్కేముందు జాగ్రత్తగా పరిశీలించు..
- ఆ మెట్టుపై ఎలాంటి అవరోధాలు లేవని నిర్ధారించుకో..
- రెండవ మెట్టు ఎక్కావా.. ఇక సునాయాసంగా పైకి వెళ్లిపోగలుగుతావు..
- అప్పుడు అందరూ నిన్ను కృషీవలుడని కొనియాడుతారు..

*- బోయినపల్లి రమణా రావు*, సీనియర్ జర్నలిస్ట్..

# దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'.. ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రకటన



- 2035 నాటికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థ అభివృద్ధి లక్ష్యం
- కీలక ప్రాంతాలకు పటిష్ఠమైన భద్రతా కవచం ఏర్పాటు
- శ్రీకృష్ణుడి ఆయుధం స్ఫూర్తితో ఈ మిషన్‌కు నామకరణం
- మారుతున్న యుద్ధ రీతులకు అనుగుణంగా రక్షణ వ్యవస్థ ఆధునికీకరణ

12లో

## రాష్ట్రంలో కొత్త చరిత్ర రాశాం..

### పాపాలు శాపాలై వెంటాడుతున్నా రాజీ పడలేదు!

- సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన
- తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం
- ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది
- రైతుల విషయంలో రాజీ పడలేదు
- వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం

12లో





12లో


## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం

- మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన చంద్రబాబు, పవన్, లోకేశ్
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం
- 'స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం
- ఉండవల్లి నుంచి విజయవాడ బస్టాండ్ వరకు సాగిన ప్రయాణం
- దారి పొడవునా సీఎంకు మంగళహారతులతో మహిళల ఘన స్వాగతం
- 'థాంక్యూ సీఎం సర్' అంటూ హోరెత్తిన నినాదాలు

# విద్య పేరుతో దోపిడి..

# కాగితాలకే పరిమితమైన నియంత్రణ


## చట్టాలు చేయడం చేతులు దులుపుకోవడం..



- ప్రభుత్వాలను ఖాతరు చెయ్యని ప్రైవేట్ విద్యా సంస్థలు..
- మరీ బరితెగించిపోతున్న ఇంజనీరింగ్ కాలేజీలు..
- ఈ ఏడాది ఫీజుల పెంపునకు నిరాకరించిన సర్కారు..
- పాత ఫీజులనే అమలు చేయాలని నిర్ణయం..
- రక రకాల పేర్లు పెడుతూ అధిక డబ్బులు వసూలు చేస్తున్న కాలేజీలు..
- బిల్డింగ్ ఫండ్, లైబ్రరీ ఫండ్ అంటూ తల్లి దండ్రులను పీక్కు తింటున్న వైనం..
- ఈ ఏడాది కొత్త ఫీజుల అధ్యయనానికి ప్రభుత్వం ఒక కమిటీ కూడా వేసినట్లు సమాచారం..

12లో

ప్రభుత్వం చట్టాలు చేస్తే మాకేంటి..? కమిటీలు వేస్తే మాకేంటి..? మా దారిన మేము నడుస్తాం.. మాకు నచ్చినట్లు మేము చేసుకుంటాం.. ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేసుకుంటాం.. మమ్మల్ని నిరోధించేవారు ఎవరూ లేరు.. అంటూ పేట్రేగిపోతున్నారు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు.. మరీ ముఖ్యంగా ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల పద్ధతి అత్యంత దుర్మార్గంగా కనిపిస్తోంది.. రక రకాల పేర్లతో.. విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి ముక్కు పిండి మరీ ఫీజులు వసూలు చేస్తున్నారు.. నియంత్రించాల్సిన ప్రభుత్వాలు, అధికారులు నిమ్మకుండి పోవడంతో కాలేజీల యాజమాన్యాలు పెట్రేగిపోతున్నాయి.. దీనికి కారణాలు అనేకానేకం.. ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలు రాజకీయ, ప్రభుత్వ పెద్దలతో ముడివడి ఉంటారు.. సత్సంబంధాలు కలిగి ఉంటారు.. అదేకాకుండా వారికి దూరపు, దగ్గరి బంధువులై ఉంటారు.. దీనితో అస్మదీయులకు రాజకీయ నాయకులు, ప్రభుత్వ పెద్దలు, అధికారులు సైతం తమవంతుగా కావాల్సినంత సహాయం చేస్తూ ఉంటారు.. దీని వెనుక పెద్ద కారణం కూడా ఉంది.. ఎన్నికల్లో డబ్బులు కావాలంటే వీరు సహాయం చేస్తారు.. పార్టీ ఫండ్ ఇస్తారు.. తాము చెప్పిన వారికి సీట్లు ఇచ్చేస్తూ ఉంటారు.. దీంతో కాలేజీల యాజమాన్యాలతో స్నేహపూర్వకంగా ఉంటారు ప్రభుత్వ, రాజకీయ పెద్దలు.. ఇంకేముంది.. దోపిడీ పర్వం కొనసాగుతూనే ఉంటుంది.. చివరికి బలైపోయేది సామాన్య, పేద, మధ్యతరగతి విద్యార్థులు.. వారి తల్లిదండ్రులు మాత్రమే.. ఈ కార్పొరేట్ విద్య నియంత్రణకు ఎన్నో ఏళ్లుగా పోరాటం సాగిస్తోంది "కార్పొరేట్ విద్యా నియంత్రణ జే.ఏ.సీ". మరియు టి.ఎస్.టి.సి.ఎ సంస్థలు సంయుక్తంగా అన్ని వర్గాల వారికి న్యాయంగా అందాల్సిన విద్య కోసం ప్రయత్నిస్తున్నాయి..ప్రస్తుతం మనం ఇంజనీరింగ్ విద్య గురించి మాట్లాడుకుందాం..




## ట్రంప్‌పుతిన్ సమావేశం..

### కనీవినీ ఎరుగని భద్రత!



11లో

ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా?

: కేంద్రమంత్రి బండి సంజయ్

12లో

# టీడీపీ పుట్టిన తర్వాత ఫస్ట్ టైమ్

కడప, ఆగస్టు 15,

పులివెందులలో వైసీపీకి డిపాజిట్ గల్లంతు.. అసలు వినడానికి ఏమాత్రం నమ్మశక్యంగా లేని ఈ పరిణామం నిజంగానే జరిగింది. పులివెందులలో పసుపు జెండా ఎగిరింది. పూల అంగళ్లలో తెలుగుదేశం సంబరం చేసింది. జగన్ ప్రెస్‌మీట్ సాక్షిగా తెలుగుదేశం విజయం నిన్ననే ఖరారు అయిపోయినా.. ఇవాళ అధికారిక ఫలితాల్లో టీడీపీ జగన్ పార్టీని చిత్తు చిత్తు చేసింది. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ 6033 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. తెలుగుదేశం అభ్యర్థి బీటెక్ రవి భార్య, మారెడ్డి లతారెడ్డి 6716ఓట్లు పొందగా.. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి 683 ఓట్లు సాధించారు. 1978 నుంచి పులివెందుల నియోజకవర్గం వైఎస్ ఫ్యామిలీ అడ్డా. 78లో వైఎస్ రాజశేఖరరెడ్డి.. రెడ్డి కాంగ్రెస్ తరపున గెలిచినప్పటి నుంచి ఇప్పటి వరకూ 12 సార్లు పులివెందులకు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే అన్నిసార్లూ వైఎస్ కుటుంబ సభ్యులే గెలిచారు. వైఎస్, ఆయన భార్య విజయమ్మ, ఆయన సోదరుడు వివేకానందరెడ్డి, ఆయన కుమారుడు , మాజీ సీఎం జగన్ మోహనరెడ్డి గెలిచారు. 2019లో అక్కడ జగన్ మెజార్టీ 90వేల మార్క్‌ను కూడా దాటింది. దీనిని బట్టే ఆ కుటుంబానికి పులివెందులలో ఉన్న పట్టు అర్థం చేసుకోవచ్చు. 1983లో తెలుగుదేశం పుట్టిన దగ్గర నుంచి అక్కడ జెడ్పీ ఎన్నికల్లో టీడీపీ గెలవలేదు. 30ఏళ్లుగా పులివెందుల మండలంలో అసలు ఎన్నికలే జరగలేదు. వైసీపీ ఏకగ్రీవంగా గెలుస్తోంది. అలాంటి చోట వైసీపీని తెలుగుదేశం మట్టికరిపించింది.అసలు ఇవి ఎన్నికలే కాదు.. జరిగింది రిగ్గింగ్? అని వైఎస్సార్సీపీ ముందే రిజల్ట్ తేల్చేసింది. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉండటం కొత్త విషయమేం కాదు. మంత్రాంగంలో మందుంటారు. యంత్రాంగం వాళ్ల కంట్రోల్‌లో ఉంటుంది. ఇప్పుడూ అదే జరిగింది. ఏదైనా రిజల్ట్ అనేదే ఫైనల్ కాబట్టి ఈ ఎన్నికలో వైఎస్సార్సీపీని తెలుగుదేశం చావుదెబ్బ కొట్టినట్టే.. ఫస్ట్ టైమ్ జగన్ ఇలాకాలో ఆయన పార్టీని దెబ్బతీయడం నిజంగా టీడీపీకి పొలిటికల్‌గా పెద్ద మైలేజ్.పులివెందుల ఎన్నికలను టీడీపీ చాలా సీరియస్‌గా తీసుకుంది. మరో ఏడాదిలో జెడ్పీ పదవీకాలం పూర్తవుతుంది. మామూలుగా పదవి పూర్తైతేనే స్థానిక ఎన్నికలు చంద్రబాబు అంత తొందరగా నిర్వహించరు అనే పేరుంది. అలాంటిది తప్పకుండా గెలిచి తీరతామన్న నమ్మకంతోనే? ఈ సారి వీళ్లు రంగంలోకి దిగారు. పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి భార్య లతారెడ్డినే అభ్యర్థిగా రంగంలోకి దించారు. జమ్మలమడగు నుంచి ఆదినారాయణ రెడ్డి మొత్తం ఎన్నిక బాధ్యతను తనపై ఉంచుకుని పనిచేశారు. మంత్రి సవిత కూడా నియోజకవర్గంలోనే ఉండి గెలుపుకోసం ప్రయత్నాలు చేశారు.జగన్‌పై అగ్రెసివ్‌గా వెళ్లడం ద్వారా బీటెక్ రవి పులివెందులలో కొద్ది కొద్దిగా ఆదరణ పెంచుకుంటున్నారు. 2017 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీటెక్ రవి.. వైఎస్ వివేకానందరెడ్డిపై గెలుపొందడం మొదటి మలుపు.. 2024లో రవి జగన్ మెజార్టీ తగ్గించడంలో సక్సెక్ అయ్యారు. 2024 ఎన్నికల్లో జగన్ మెహనరెడ్డి మెజార్టీ ఏకంగా 30వేలకు పైగా తగ్గింది. ఇప్పుడు తన భార్యను నించోబెట్టి ? తానే అభ్యర్థిగా మండలంలో తిరిగారు..వైనాట్ 175 పేరుతో కుప్పంను కూడా కొట్టేస్తామంటూ సాధారణ ఎన్నికలకు ముందు వైసీపీ చూపించిన అత్యుత్సాహం కూడా టీడీపీ శ్రేణులు ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవడానికి ఓ కారణం. అప్పట్లో కుప్పంలో నాలుగు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మునిసిపాలిటీలను కూడా గెలుచుకున్న ఊపులో వైసీపీ కుప్పం అసెంబ్లీ స్థానాన్ని కొడతామని చెప్పింది. దానికి పోటీగా చంద్రబాబు పులివెందుల వచ్చి వైనాట్ పులివెందుల అన్నారు. రెండు అసెంబ్లీల్లో రిజల్ట్ మారలేదు కానీ.. కుప్పం స్థానిక ఎన్నికల్లో జరిగిన పరాభవానికి టీడీపీ ప్రతీకారం తీర్చుకుంది. అది కూడా డిపాజిట్ రానంత రేంజ్‌లో వైసీపీని ఓడించింది. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు తానే ఎమ్మెల్సీగా గెలిచిన బీటెక్ రవి.. ఇప్పుడు మరోసారి తన భార్యను గెలిపించుకున్నారు.

## భారత శక్తి

## కొత్త భారత్ ను ఆవిష్కరిద్దాం...

దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ జెండా ఎగరవేశారు. ప్రధానమంత్రి హోదాలో జాతీయ జెండాను ఎగరవేయడం ఇది 12వసారి. గతంలో ఏ ప్రధానమంత్రి సాధించని ఘనతను నరేంద్ర మోడీ తన పేరు మీద లిఖించుకున్నారు.. దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు మోదీ స్పష్టం చేశారు. మేడిన్ ఇండియా దేశ శక్తిని ప్రపంచానికి చాటుతుందన్నారు. సెమీకండక్టర్ల రంగంలో భారత్ పురోగతి సాధించిందన్నారు. ఇప్పటికే నాలుగు సెమీకండక్టర్ యూనిట్లు ప్రారంభించినట్లు గుర్తు చేసిన మోదీ.. మరో ఆరు సెమీకండక్టర్ యూనిట్లు రెడీ అవుతున్నట్లు తెలిపారు. . మేడిన్ ఇండియా సాయంతోనే ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయానికి అతిపెద్ద కారణం మన సాంకేతికత, రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా శక్తి అని అన్నారు. ఉగ్రవాదులను రక్షించడానికి వచ్చిన పాకిస్తాన్‌ను కొన్ని గంటల్లోనే వోకరిల్లేలా చేశామన్నారు.గత స్వాతంత్ర వేడుకల్లో తమ ప్రభుత్వం ఏం చేసిందో.. ఏం చేయబోతుందో నరేంద్ర మోడీ చెప్పేవారు. కానీ ఈసారి స్వాతంత్ర వేడుకల్లో పాకిస్తాన్ ను ఉతికి ఆరేశారు. అమెరికాకు పరోక్ష హెచ్చరికలు పంపించారు. కొద్దిరోజులుగా దేశంలో ఓటు చోరీ అంటూ హడావిడి చేస్తున్న రాహుల్ కు చురకలు అంటించారు.ఉగ్రవాదానికి సహకరించే వారికి గట్టి సమాధానం చెబుతాం. మన సైన్యానికి పూర్తిస్థాయిలో స్వేచ్ఛనిచ్చాం. న్యూక్లియర్ బెదిరింపులకు భయపడేది లేదు. ఎవరో హెచ్చరిస్తే వణికిపోయేది లేదు. దేశ సౌభాగ్యం కోసం ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేసేది లేదు.. మన దేశం జోలికి వస్తే ఎవరినైనా వదిలిపెట్టేది లేదు. దాయాది దేశం మనల్ని కవ్విస్తే.. వారి దేశంలోకి వెళ్లి.. ఉగ్రవాదులను మట్టుపెట్టాం. రక్తం, నీళ్లు ఎప్పుడూ కలిసి ప్రవహించవు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశ రాజ్యాంగం అమలు కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారు. సింధు నది మీద భారతదేశానికి పూర్తిస్థాయిలో హక్కులు ఉన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతు ఇచ్చే వారిని వేరువేరుగా చూడము.. డాలర్ల మీద, పౌండ్ల మీద భారతదేశం ఆధారపడదు. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా స్వీయ సమృద్ధి సాధించామని" నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు."కొంతమంది వ్యక్తులు మన దేశ రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారు. మన దేశ వ్యవస్థలను ప్రపంచ వేదికల మీద విమర్శిస్తున్నారు. ఇటువంటి విధానాలను భారత్ చూస్తూ ఊరుకోదు. దేశ ఔన్నత్యాన్ని.. దేశ సౌభాగ్యాన్ని కాపాడే బాధ్యతను మేం తీసుకున్నాం. ఆదే దిశగా అడుగులు వేస్తాం. అంతేతప్ప అడ్డగోలుగా ప్రవర్తిస్తే దానికి తగ్గట్టుగానే ఈ దేశ ప్రజలు సమాధానం చెబుతారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడే రోజుల పోయాయి. భారత్ హితం కోసం ఎటువంటి నిర్ణయాలైనా తీసుకుంటాం. ఒక పట్లగా వెనుకంజ వేసే రోజులు కావు ఇవి. ఈ దేశం కోసం ఏం చేయాలో మాకు తెలుసు. ఈ దేశం కోసం ఎలాంటి అడుగులు వేయాలో కూడా మాకు తెలుసు అని'' నరేంద్ర వోడీ వ్యాఖ్యానించారు..అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదని మోదీ అన్నారు. అది గతంలో నడిచిందని.. ఇప్పుడు అటువంటి బ్లాక్‌మెయిల్స్‌కు భారత్ భయపడే ప్రసక్తే లేదని పరోక్షంగా పాక్ ఆర్మీ చీఫ్‌కు మోదీ కౌంటర్ ఇచ్చారు. ఉగ్రవాదం మానవాళి మనుగడే ముప్పు అని వ్యాఖ్యానించారు. సింధూ నీళ్లు కేవలం మన దేశ రైతులకు మాత్రమేనని తేల్చి చెప్పారు. ఎప్పటికీ నీరు, రక్తం కలిసి ప్రవహించవని అన్నారు. " సింధూ నది విషయంలో మరో మాట లేదు. వాటిని పాక్ కు ఇచ్చే ప్రసక్తే లేదు. దేశంలో నీటి కొరత ఉన్న ప్రాంతాలకు ఆ నీటిని తరలిస్తాం. సింధూ నదిపై సంపూర్ణ అధికారం భారత్‌దే. దీనిపై ఎప్పటికీ చర్చలు జరిపేది లేదు'' అని వోడీ స్పషం చేశారు.భారత్ ఏ దేశానికి తీసిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. ఎవరినీ తక్కువ చేయడానికి మన శక్తిని వృథా చేయకూడదు. మనం మన మార్గాన్ని మరింత విస్తృతం చేసుకోవాలని దేశ ప్రజలకు సూచించారు. మనం మన మార్గాలను పెంచుకుంటే, ప్రపంచం కూడా మనల్ని గౌరవిస్తుంది. ప్రపంచంతో పోటీ పెరుగుతున్నప్పుడు, ఆర్థిక స్వార్థం పెరుగుతుందన్నారు. మనం సంక్షోభాల సమయంలో కుంగిపోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని మోదీ పిలుపునిచ్చారు. మనం ఓ మార్గాన్ని ఎంచుకుంటే, ఏ స్వార్థం మనల్ని వెనక్కి లాగలేదన్నారు. గత దశాబ్దంలో సంస్కరణ, పనితీరు బాగా రూపాంతరం చెందింది, కానీ ఇప్పుడు మరింత ఎదగాలంటే, అభివృద్ధి చెందాలంటే మనం మరింత కొత్త శక్తితో ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 'నయా భారత్' అనే థీమ్‌తో జరుగుతున్నాయి. ఇది 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆపరేషన్ సిందూర్ విజయాన్ని హైలైట్ చేస్తున్నాయి. జ్ఞానపథ్‌లో, వ్యూ కట్టర్‌లో ఆపరేషన్ చిహ్నం ఉంది. దాని థీమ్‌తో ప్రేరణ పొందిన ఫ్లవర్ ప్రజెంటేషన్ ప్రదర్శనలతో ఇది పూర్తి చేస్తారు.ఎర్రకోటలో ప్రసంగించే ముందు, ప్రధాని మోదీ కూడా చీలో పోస్ట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'వికసిత్ భారత్' కోసం ఒక విజన్‌ను షేర్ చేసుకుంటూ ప్రధాని మోదీ ఇలా రాసుకొచ్చారు. "అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రోజు మనం స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేయడానికి, 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించడానికి మరింత కష్టపడి పనిచేయాలి. అమరవీరుల త్యాగాలు మనల్ని ప్రేరేపించాలని కోరుకుంటున్నాను. జై హింద్!" అని మోదీ పోస్ట్ చేశారు.

## పాశర్లపూడిలో మళ్లీ గ్యాస్ ఉత్పత్తి

కాకినాడ, ఆగస్టు 15, (

ఓఎన్జీసీ అంటే భారీ యంత్రాలు, భారీ వాహనాలు, ఎత్తైన రిగ్‌లు.. భూమి నుంచి ఆయిల్ , గ్యాస్ తవ్వి తీస్తాయట.. అనేంతవరకు తెలుసు. కానీ కోనసీమ ప్రాంతంలో జరిగిన ఓ ఘటనతో నేటికి అక్కడి ప్రజలను భయకంపితులను చేస్తుంది. అంతవరకు అసలు పాశర్లపూడి అనే ఊరు ఎక్కడ ఉందో తెలియని వారికి సైతం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కనీవినీ ఎరుగని భయాన్ని కోనసీమ ప్రాంత ప్రజలు ప్రత్యక్షంగా చవి చూశారు. ఓఎన్జీసీ పేరు చెబితేనే నేటికీ వణికిపోతారు. 80 దశకంలో పుట్టిన వారిని, పెద్దలను ఎవ్వరినైనా అడిగితే ఇట్టే కళ్లల్లో భయం కనిపిస్తుంది. నాడు పాశర్లపూడిలో జరిగిన దుర్ఘటన గురించి చెబుతారు. ఓఎన్జీసీ చాలా ఆపరేషన్లు నిర్వహించినప్పటికీ పాశర్లపూడి బ్లో అవుట్ మాత్రం ఓఎన్జీసీ చరిత్రలో అతిపెద్ద రెండో ప్రమాదంగా చెబుతారు.. అటువంటి సంచలనానికి కేంద్రంగా మారిన అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని పాశర్లపూడిలో ఇప్పుడు మళ్లీ ఓఎన్జీసీ కార్యకలాపాలు విస్తృతంగా నిర్వహిస్తుండగా గ్యాస్ నిక్షేపాల వెలికితీతలో సక్సెస్ అయినట్లు తెలుస్తోంది..కృష్ణా గోదావరి బేసిన్ పరిధిలో ఆన్‌షోర్ కార్యకలాపాలను ఓఎన్జీసీ మళ్లీ విస్తృతంగా నిర్వహిస్తోంది. గతంలో చేపట్టిన సిస్మిక్ సర్వేలో లభించిన సోర్స్ ఆధారంగా ఇందులో కొత్త ప్రాంతాల్లో చమురు, సహజవాయు నిక్షేపాల వెలికితీత కోసం రిగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పాశర్లపూడి ఓఎన్జీసీ క్షేత్రం శ్రీరామపేట సమీపంలో డ్రిల్లింగ్ నిర్వహిస్తున్న బావిలో ఆశాజనకంగా సహజ వాయువుతో కూడిన చమురు నిక్షేపాలు లభ్యమయ్యాయి. దీంతో ఉత్పత్తి పరీక్షలకు పాసర్లపూడి సెక్టార్‌లో ఓఎన్జిసి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.. గత నెల 9న డ్రిల్లింగ్ 2,860 మీటర్లకు చేరుకున్న చివరి సమయంలో ఒక్కసారిగా గ్యాస్ పైకి రావడంతో అప్రమత్తమైన సాంకేతిక సిబ్బంది గ్యాస్‌ను అదుపు చేశారు. గ్యాస్ లీకేజీ అవ్వడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురై నిరసనలు వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, అమలాపురం ఆర్డీవో మాదవి, రెవెన్యూ అధికారులు సంబంధిత ఓఎన్జీసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలికంగా నిలిపివేశారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు..1995 జనవరి 8న సాయంత్రం సుమారు 6:50 గంటల సమయం.. అంతా ప్రశాంతంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా భారీ శబ్ధంతో ఆకాశాన్ని తాకేలా అగ్ని జ్వాలలు సుమారు 100 మీటర్ల మేరకు పైకి ఎగదన్నాయి. చుట్టుపక్కల కొబ్బరి చెట్లన్నీ మాడి మసైపోయాయి. అక్కడున్నవారు ఏమయ్యారో తెలియదు. అసలు ఏం జరుగుతుందో, ఏం జరిగిందో తెలియదు. 50 కిలో మీటర్లు దూరం వరకు ఆకాశం ఎర్రగా మారింది. కాసేపటికి అధికారులు ద్వారా అసలు విషయం వెల్లడైంది. ఓఎన్జీసీ గ్యాస్ నిక్షేపాల వెలికితీత ప్రయత్నంలో ఉండగా ఒక్కసారిగా బ్లోఅవుట్ అయ్యిందని. బోడసకుర్రు గ్రామ పరిధిలో ఉండే ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఒఎన్‌జిసి)కు చెందిన ఈ పాశర్లపూడి గ్యాస్ వెల్ నంబర్ 19లో ఈ ప్రమాదం సంభవించిందని తెలిసింది.పాసర్లపూడి బ్లో అవుట్ అనేది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఒక ప్రధాన పారిశ్రామిక ప్రమాదంగా చెబుతుంటారు. నాటి తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం సమీపంలోని పాసర్లపూడి గ్రామంలో చోటుచేసుకోగా సుమారు 62–65 రోజుల పాటు అగ్నకీలలు ఎగసిపడ్డాయి.బ్లో అవుట్ సంభవించిన తర్వాత మిగిలిన పైపులు గ్యాస్ బయటికి పంపేశాయి. డ్రిల్లింగ్ టవర్లు అగ్నిజ్వాలలకు మైనంలా కరిగిపోయాయి. చుట్టుపక్కల సామగ్రి నాశనమైంది. బ్లో అవుట్ వల్ల రోజుకు 1 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ బయటికి వెలువడింది. మంటలు 10 కి.మీ.దూరం నుంచి కనిపించాయి. భారీ శబ్దం రెండు కిలోమీటర్ల దూరం వరకు వినిపించింది. ఉష్ణోగ్రత 50ళీఅకు మించి పెరిగింది. సమీప గ్రామాల నుంచి సుమారు 6000 కుటుంబాలను ఖాళీ చేయించి రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశారు. చివరకు 65 రోజుల అనంతరం విదేశీ నిపుణుల సహకారంతో మంటలను అదుపు చేసి గ్యాస్ ను కంట్రోల్ చేసి క్యాప్ ఏర్పాటు చేయగలిగారు. అలాంటి ప్రాంతంలో ఇప్పుడు మళ్లీ గ్యాస్ తీసే ప్రయత్నాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

## స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు చేస్తుండగా విద్యార్థులకు కరెంట్ షాక్

జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు, అటెండర్కు కరెంట్ షాక్ తగిలింది. స్వాతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేస్తుండగా ప్రమాదం జరిగింది. నలుగురిని ఆసుపత్రికి తరలించారు.

## కిష్త్ వార్ ఘటన కలచివేసింది :కేటీఆర్

హైదరాబాద్

జమ్మూలోని కిష్ట్వార్ జిల్లాలో సంభవించిన ఆకస్మిక వరద (క్లౌడ్బర్స్ట్) వల్ల 46 మంది మరణించడం, 100 మందికి పైగా గాయపడటం, ఇంకా కొందరు గల్లంతవడం నన్ను తీవ్రంగా కలచివేసిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. ఈ విషాదంలో కుటుంబాలను, వారి ఆప్తులను కోల్పోయిన వారికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొంటున్న సిబ్బందికి నా కృతజ్ఞతలు. గల్లంతైన వారందరి ఆచూకి లభిస్తుందనీ ఆశిస్తున్నాను. ఈ కష్ట సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెంట మా ప్రార్థనలు ఉంటాయని అన్నారు.

## ఆ ప్రాంతాల్లో భూముల ధరలు రెట్టింపు

హైదరాబాద్, ఆగస్టు 15, (

భూముల మార్కెట్ విలువ పెంపుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న స్థిరాస్తుల మార్కెట్ విలువను సవరించాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించింది. ప్రభుత్వ మార్కెట్ విలువకు, బహిరంగ మార్కెట్ ధరకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించడమే ఈ సవరణ ప్రధాన లక్ష్యం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష నిర్వహించిన వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించారు.స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హన్మంతు జిల్లా రిజిస్ట్రార్లు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మార్కెట్ విలువ సవరణ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఇరవై మున్సిపాలిటీలు, ఏడు నగర పాలక సంస్థల పరిధిలో జరగనుంది. జిల్లా రిజిస్ట్రార్ల నివేదిక అందిన వెంటనే కొత్త మార్కెట్ విలువలను అమల్లోకి తీసుకురానున్నారు.నివాస ప్రాంతాల మార్కెట్ విలువ ఒకే తరహాలో నిర్ణయించబడుతుంది. ప్రధాన రహదారుల పక్కన ఉన్న కాలనీలు, బజార్లలోని స్థిరాస్తులను వాణిజ్యపరంగా పరిగణిస్తారు. స్థానిక సంస్థల పరిధిలోకి కొత్తగా వచ్చిన గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి సవరణపై నిర్ణయం తీసుకుంటారు. కొన్నిచోట్ల బహిరంగ మార్కెట్ విలువ కన్నా ప్రభుత్వ మార్కెట్ విలువ ఎక్కువగా ఉందని ఫిర్యాదులు రావడంతో, అటువంటి ప్రాంతాల్లో వాస్తవ విలువను నమోదు చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించారు.ఓఆర్ఆర్ లోపల, వెలుపల ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు 60 శాతం రాబడి వస్తోంది. ఈ మార్కెట్ విలువ సవరణ ద్వారా ప్రభుత్వానికి అదనంగా దాదాపు రూ.2 వేల కోట్ల వరకు ఆదాయం పెరిగే అవకాశం ఉందని అంచనా. మేడ్చల్, నాగారం, పోచారం, తూముకుంట, ఆదిభట్ల, జల్‌పల్లి, దమ్మాయిగూడ, దుండిగల్, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, మణికొండ, నార్సింగి, పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్, తుక్కుగూడ, తుర్కయాంజల్ మున్సిపాలిటీల్లో మార్కెట్ విలువ పెంచనున్నారు. నిజాంపేట, ఫీర్జాదిగూడ, బోడుప్పల్, జవహర్‌నగర్, బడంగ్‌పేట, మీర్‌పేట, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్లలోనూ పెంపు ఉంటుంది.

## ఏం చేయాలి...

## పాపం... రేణుకా.. కలిసి రాని కాలం

కర్నూలు, ఆగస్టు 15, (న

ఆర్థికంగా బలమైన ఫ్యామిలీ. సామాజికవర్గం పరంగా కూడా జిల్లాలో పట్టున్న కుటుంబం. అయినా సరే ఒకే ఒక చిన్న తప్పు రాజకీయ జీవితాన్ని ఇబ్బందుల పాలు చేసింది. ఆమె బుట్టా రేణుక. 2014 ఎన్నికలకు ముందు బుట్టా రేణుక ఎవరో తెలియదు. ఆ ప్రాంతంలో కొందరికే పరిచయం. అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ 2014లో కర్నూలు ఎంపీ టిక్కెట్ ఇచ్చారు. దీంతో ఆమె తొలిసారి పార్లమెంటు గడప తొక్కారు. అయితే ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో మనసు టీడీపీ వైపునకు మళ్లింది. దీంతో బుట్టా రేణుక వైసీపీ ఎంపీ పదవికి రాజీనామా చేయకుండానే టీడీపీ మద్దతుదారుగా కొనసాగారు. దీంతో పార్టీ ఆమెను 2019 ఎన్నికల్లో పక్కన పెట్టింది. కానీ తాను పార్టీ మారిన టీడీపీ 2019 ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేదు. అదే సమయంలో రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావడంతో బుట్టా రేణుక మరోసారి మనసు మార్చుకున్నారు. తిరిగి వైసీపీలో చేరారు. అయితే ఈసారి ఎమ్మిగనూరు అసెంబ్లీ టిక్కెట్ ను ఆశించారు. అనుకున్నట్లుగానే బుట్టారేణుకకు 2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు టిక్కెట్ లభించింది. కానీ ఈసారి జనం ఆదరించలేదు. గత ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులందరూ ఓడిపోవడంతో ఆమె కూడా ఓటమి పాలయ్యారు. మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బుట్టా రేణుక రెడీ అవుతున్నారు. ఈసారి ఎన్నికల్లోనూ ఎమ్మిగనూరు నుంచి పోటీ చేయాలని భావించి అక్కడే ఎక్కువగా తిరుగుతూ ప్రజల్లో ఉంటూ మమేకమై వారి సమస్యలను అడ్రెస్ చేస్తున్నారు.. బుట్టా రేణుక కుర్మి సామాజికవర్గానికి చెందిన . ఆమె మొత్తం 300 కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయి జనం ఆదరణను పొందలేకపోయారు. కానీ కూటమి ప్రభుత్వంపై ప్రస్తుతం అసంతృప్తి ఎక్కువగా ఉందని భావించి బుట్టారేణుక తిరిగి నియోజకవర్గంలోనే కాదు పార్టీలోనూ యాక్టివ్ గా మారారు. ఈసారి కూడా ఎమ్మిగనూరు నియోజకవర్గం టిక్కెట్ తనకే ఇవ్వాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మరొకవైపు ప్రస్తుతం ఎమ్మిగనూరు టీడీపీలో అసంతృప్తులు ఎక్కువ కావడంతో పాటు ఎమ్మెల్యేకు, ప్రధాన నేతలకు మధ్య గ్యాప్ పెరగడంతో వారిని ఆకట్టుకునేందుక ప్రయత్నిస్తున్నారు. మొత్తం మీద నాలుగేళ్ల ముందే బుట్టా రేణుక ఎన్నికలకు సిద్ధమయి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారన్న టాక్ ఎమ్మిగనూరులో వినపడుతుంది.. ఎమ్మిగనూరులో తరచూ సమావేశాలు నిర్వహించడం పాటు కార్యకర్తలతో భేటీ అయి వారి వ్యక్తిగత సమస్యలను తీర్చడంలోనూ బుట్టా రేణుక ముందున్నారని చెబుతున్నారు. అక్కడే తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు అక్కడ సిబ్బందిని నియమించి కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆమె కృషి చేస్తున్నారని అంటున్నారు. ఇక సోషల్ మీడియాలో కూడా బుట్టా రేణుక ముందున్నారని అంటున్నారు. పార్టీ మారిన బుట్టా రేణుక పదేళ్ల పాటు చట్ట సభలకు దూరమయి తిరిగి పుంజుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరి బుట్టా రేణుకకు ఈసారి టిక్కెట్ వస్తుందా? రాదా? అని పక్కన పెడితే ఆమె నాలుగేళ్ల ముందు నుంచే ప్రయత్నాలు మొదలు పెట్టడం కర్నూలు జిల్లా పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది.

==============

# కృష్ణవేణి పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి. కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. ప్రజా క్రాంతి, గోదావరిఖని : గోదావరిఖనిలోని కృష్ణవేణి పాఠశాల అడ్డగుంటపల్లి లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకొని కృష్ణవేణి పాఠశాలలో, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల ను సమర్పించి తరంతరం జాతీయ పతాకమును ఎగరవేయడం జరిగినది. డైరెక్టర్ శ్రీ శ్రీమతి మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మా కృష్ణవేణి సంస్థలలో ఏ ఐ టెక్నాలజీ విజయవంతంగా సాగుతున్నందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించడం జరిగినది . తరగతి వారీగా విద్యార్థులకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగినది. విద్యార్థులు ఉపన్యాసాలు కూడా ఇవ్వడం జరిగినది మరియు విద్యార్థులు దేశభక్తి నాయకుల వేషధారణలో కూడా పాల్గొనడం జరిగినది. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో దేశభక్తిని ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు సిబ్బందికి 79" వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు:

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. భారత దేశమంతటా ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని మనం ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాసంత్రం సిద్ధించిందని స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మనము కూడా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం లో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు ఉగ్రవాదులు, తీవ్రవాదులు మరియు ఇతర సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసినారు. పోలీస్ జవాన్లు నిర్వహించే మీకు మేమున్నామని భరోసా ఇస్తూ,సిద్ధిపేట పోలీసులు ప్రదర్శిస్తున్న ఈ కవాతు మనకు నిదర్శనం,సిద్దిపేట రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ నేతృత్వంలో చక్కని క్రమశిక్షణతో తమ అడుగులలో అడుగులు వేస్తూ చేతులను చక్కగా ఊపుతూ వారి బుజ బలాన్ని ప్రదర్శించినారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది. పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుంది. ప్రతి గ్రామానికి గ్రామ పోలీస్ అధికారిని కేటాయించి పరిష్కరించదగిన చిన్న చిన్న సమస్యలను గుర్తించి గ్రామములోనే ప్రజల సహకారంతో పరిష్కరిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మరియు పోలీస్ కమిషనర్ కర్రకమ్ములచే ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు సిబ్బంది.సిహెచ్. విద్యాసాగర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్, సిహెచ్. రమేష్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్,ఈ. కిరణ్, ఎస్బి ఇన్స్పెక్టర్, ఎస్ కే లతీఫ్, సిఐ తొగుట,యం. శ్రీను, సిఐ సిద్దిపేట రూరల్, పి. శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్ ఐటీ సెల్, పి. మల్లేష్ గౌడ్, ఇన్స్పెక్టర్ కంట్రోల్ రూమ్, బి. పూర్ణచందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, పి. శ్రీనివాస్, ఎస్ఐ కుకునూరుపల్లి, ఎల్. రాజు ఎస్ఐ కొమరవెల్లి, జి. పద్మారావు, ఏఎస్ఐ ఎస్బి, సయ్యద్ ఖాజా, హెడ్ కానిస్టేబుల్ జగదేవపూర్ పిఎస్, బి యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ సిసిఎస్ సిద్దిపేట, ఏ భాగ్య, సిసిఆర్బి సిద్దిపేట,కె. మల్లికార్జున్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, యం. శ్రీనివాస్, కానిస్టేబుల్ త్రీ టౌన్, కె. బాబు, కానిస్టేబుల్ త్రీ టౌన్ యస్. రవి కానిస్టేబుల్ రాజగోపాలపేట, వి. రాంజీ కానిస్టేబుల్ దుబ్బాక,పి. రాజిరెడ్డి కానిస్టేబుల్ దుబ్బాక, ఎస్. రమేష్ కానిస్టేబుల్ కుకునూరుపల్లి, యం. నరేందర్, కానిస్టేబుల్ గజ్వేల్, పి. అనిల్ కానిస్టేబుల్ హుస్నాబాద్, బి. కుమార్ కానిస్టేబుల్ హుస్నాబాద్, కె. రమేష్ కానిస్టేబుల్ కొమరవెల్లి, టి. కరుణాకర్ కానిస్టేబుల్ కొమరవెల్లి, పి. ప్రకాష్ కానిస్టేబుల్ మహిళా పోలీస్ స్టేషన్, ఏ. స్వామి, కానిస్టేబుల్ ఎస్బి, ఎం. వెంకట్ కానిస్టేబుల్ ఎస్బి, ఐ. యాదగిరి కానిస్టేబుల్ ఎస్బిఐ, ఎం. రాజిరెడ్డి కానిస్టేబుల్ ఐటీ సెల్, కోల రాజు కానిస్టేబుల్ ట్రాఫి,క్ వి. విష్ణు జూనియర్ అసిస్టెంట్ సిపిఓ, పి. ఆనంద్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్ సిపిఓ, వి. శ్రీకాంత్ ఏఏఓ ఇంటలిజెన్స్, బి. ప్రశాంతి, ఏఆర్ మహిళ కానిస్టేబుల్ పి. నరేష్ ఏఆర్ కానిస్టేబుల్, ఎం. సతీష్, హోంగార్డ్ సిఎస్బి ఎం. స్వప్న మహిళా హోంగార్డు అక్కన్నపేట పిఎస్,ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్,రమేష్, శ్రీధర్, సీఐలు లతీఫ్, శీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడు నియోజకవర్గం...

కడప, ఆగస్టు 15, (

పులివెందులలో టీడీపీ జెండా ఎగిరింది. ..రాజశేఖర రెడ్డి హయాం నుంచి వైఎస్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న పులివెందులలో టీడీపీ గెలవడం మాత్రమే కాదు.. వైసీపీకి డిపాజిట్లు కూడా రాకపోవడం నిజంగా ఆశ్చర్య పరిచే విషయమే. అధికార పార్టీ ఈ ఎన్నికను ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. పులివెందులలో జెండా పాతడం కోసమే కాదు.. జగన్ పార్టీ మూలాలు పెకిలించాలనే బలమైన కసితో టీడీపీ శ్రేణులు పని చేశాయని వచ్చిన ఫలితాలను బట్టి భావించాల్సి ఉంటుంది.నిజంగానే పులివెందుల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ స్థాయిలో టీడీపీకి ఓటేసి ఉంటే గనుక రాష్ట్ర రాజకీయాల్లో ఇది కీలక మలుపు అని చెప్పొచ్చు. జగన్ సొంత జిల్లాలో టీడీపీ ఘన విజయం సాధించడంతో.. ఇక వైఎస్సార్సీపీ పని అయిపోయిందని, పార్టీని కాంగ్రెస్ విలీనం చేస్తారేమోనని తెలుగుదేశం శ్రేణులు ఎద్దేవా చేస్తున్నాయి. జగన్ కంచుకోటకు బీటలు.. అంటూ ప్రచారం మొదలైంది. మరి నిజంగానే ఈ విజయం టీడీపీకి, కూటమికి గొప్ప బూస్ట్‌ను ఇస్తుందా..? వైసీపీ పని ఇక అయిపోయినట్టేనా? అనేది చూద్దాం.అలాంటప్పుడు తన పార్టీ పనితీరును, తన మాట తీరును, ఎన్నికల వ్యూహాలను జగన్ ఓసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే జగన్ అక్రమాస్తుల కేసుల్లో బెయిల్ మీద ఉండగా.. కొత్త కేసులు కూడా ఆయన కోసం ఎదురు చూస్తున్నాయి. వివేకా హత్య కేసు కూడా వైసీపీని వెంటాడుతోంది. రానున్న రోజుల్లో జగన్‌ను అధికార పార్టీ మరింతగా ఉక్కిరిబిక్కిరి చేసే అవకాశాలు ఉన్నాయి.పులివెందుల జెడ్పీటీసీ విజయం పట్ల తెలుగుదేశం పార్టీ స్పందిస్తూ.. '30 ఏళ్ల తరువాత, పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసి, ప్రజాస్వామ్యాన్ని గెలిపించారు' అని పేర్కొంది. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయాన్ని.. కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన బహుమతిగా ఆ పార్టీ చెబుతోంది.పులివెందుల, ఒంటిమిట్టల్లో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. పులివెందులలో బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి.. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డిపై 6033 ఓట్ల భారీ తేడాతో విజయం సాధించారు. పులివెందులలో లతా రెడ్డికి 6716 ఓట్లు పడగా.. వైసీపీ అభ్యర్థి డిపాజిట్లు కోల్పోయారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఈ ఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో గెలవడంతో తెలుగుదేశం శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నాయి. పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని టీడీపీ చెబుతుండగా.. రిగ్గింగ్ చేసి గెలిచారని వైఎస్సార్సీపీ ఆరోపిస్తోంది.పులివెందులతో పోలిస్తే ఒంటిమిట్టలో వైఎస్సార్సీపీ కాస్త గట్టిపోటీనే ఇచ్చిందని చెప్పొచ్చు. ఇక్కడ టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి 6270 ఓట్లు రాగా.. వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసిన ఇరగం సుబ్బారెడ్డి 3165 ఓట్లు సాధించారు. దీంతో 3105 ఓట్లతేడాతోటీడీపీ అభ్యర్థి గెలుపొందారు. .సాధారణంగా ఇలాంటి ఎన్నికల్లో ప్రజలు అధికారంలో ఉన్న పార్టీ వైపే మొగ్గు చూపుతారు. టీడీపీ దాదాపు మరో నాలుగేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉండనుంది. దీంతో ఆ పార్టీని గెలిపిస్తే.. తమ ప్రాంతానికి మేలు జరుగుతుందని జనం భావిస్తారు. అందుకే అధికారంలో ఉన్న పార్టీవైపే మొగ్గు చూపుతారు. 2017లో జరిగిన నంద్యాల అసెంబ్లీ ఉపఎన్నికలను పరిశీలిస్తే.. జనం అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతారని స్పష్టమవుతోంది.కానీ పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ రిగ్గింగ్‌కు పాల్పడిందని, జనాలను ఓట్లు వేయనీయకుండా మధ్యలోనే బెదిరించి వెళ్లగొట్టి.. అధికార పార్టీ వాళ్లే దొంగ ఓట్లు వేశారని వైసీపీ ఆరోపిస్తోంది. పులివెందులలో తమ వాళ్లెవరూ ఓటేయలేదని.. తమ పార్టీకి పడిన ఆ 683 ఓట్లనూ టీడీపీ వాళ్లే వేశారని మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. 2021లో జరిగిన కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో 25 వార్డులకు గానూ తమ పార్టీ 19 వార్డులు గెలుపొందగా.. టీడీపీ 6 వార్డులు గెలిచిందని నాని గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో తాము ఇలాగే చేసి ఉంటే.. అసలు టీడీపీ ఒక వార్డు కూడా గెలిచి ఉండేది కాదన్నారు.చంద్రబాబు బందిపోట్లను మించిపోయారు.. వైఎస్ జగన్ సంచలన కామెంట్స్‘2019 ఎన్నికలకు ఏడాదిన్నర ముందు 2017 నంద్యాల ఉపఎన్నికలోనూ టీడీపీ ఇలాగే మైక్రో మేనేజ్‌మెంట్ చేసి, 27 వేల ఓట్ల తేడాతో గెలిచింది. నన్ను, వైఎస్సార్సీపీని తిట్టించారు. తెలుగుదేశం పార్టీ బ్రహ్మాండంగా ఉందని చెప్పారు. కానీ ఏడాదిన్నర తర్వాత అదే నంద్యాలలో వైఎస్సార్సీపీ 35 వేల ఓట్ల తేడాతో గెలిచింది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ భూస్థాపితమైంది’ అని పులివెందుల ఎన్నికల ఫలితాల వెల్లడికి ఒక రోజు ముందు జగన్ మాట్లాడారు. తద్వారా పులివెందులలో ఓడినా.. తట్టుకొని నిలబడటమే కాదు.. తిరిగి టీడీపీని బలంగా దెబ్బకొడతామనే ధీమాను జగన్ వ్యక్తం చేశారు.

# ఎంతో మంది ప్రాణ త్యాగాలవల్లనే ఈ స్వతంత్రం: సిపి సుధీర్ బాబు ఐపిఎస్

## అంబర్పేట హెడ్ క్వార్టర్ లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సిపి


## తెలంగాణ రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు

ఎల్బీనగర్ : భారత శక్తిశుక్రవారం రోజు ఆగస్టు 15 అంబర్పేట హెడ్ క్వార్టర్ లో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజలకు రక్షణగా పోలీసులు నిలుస్తున్నారని వారి త్యాగాలు మరువలేనివి అని అన్నారు.




ప్రజలకు నిజమైన స్వాతంత్రం అందించే దిశగా పోలీసులు కృషి చేయాలి అని కోరారు. గత సంవత్సరం సాధించిన లక్ష్యాలను నెమరు వేసుకుంటూ మరింత బాధ్యతాయుతంగా సేవలు అందించే విధంగా ముందుకు సాగుదామని గుర్తు చేశారు. భారతదేశానికి స్వాతంత్రం రావడానికి కారణం ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు సిబ్బంది దేశానికే గర్వకారణంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని గుర్తుచేశారు. సిబ్బంది అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎల్బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎస్వోటి డీసీపీ రమణ రెడ్డి, ట్రాఫిక్ ట్రాఫిక్ డీసీపీ %-% 1 మనోహర్, ట్రాఫిక్ డీసీపీ - 2 శ్రీనివాసులు, వుమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యాంసుందర్, అడిషనల్ డీసీపీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైదాబాద్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



సైదాబాద్, హైదరాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి):

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సైదాబాద్ బస్తీ దవాఖానలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరేష్, మహేష్, డాక్టర్ రూఫియా, హెడ్ నర్సులు, ఆశా వర్కర్లు విజయలక్ష్మి, మేరీ, రజిత, లక్ష్మీ, ప్రమీల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం దేశభక్తి గీతాలు పాడి, దేశ సేవలో వైద్యసిబ్బంది పాత్రను గుర్తుచేసుకున్నారు.

# నిన్న ఎమ్మార్వో... ఇవాళ ఎస్ ఐ

# నీ అందం మత్తెక్కిస్తోంది... న్యూడ్ కాల్ మాట్లాడు

## బరి తెగిస్తున్న అధికారం

అనంతపురం, ఆగస్టు 15,

"నీ అందం నన్ను కవ్విస్తోంది. నీ వయసు నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏం చేస్తే నువ్వు నా సొంత మవ్వుతావు.. రోజు నీతో వీడియో కాల్ మాట్లాడుతున్న కదా.. నువ్వు కూడా నాతో నగ్నంగా మాట్లాడొచ్చు కదా.. నేను చూస్తుండగా నువ్వు బట్టలు విప్పేయచ్చు కదా.. ప్లీజ్ నన్ను సుఖపెట" ఇదీ ఓ కేసు నిమిత్తం పోలీస్ స్టేషన్ కు వచ్చిన మహిళతో ఓ ఎస్సై మాట్లాడిన మాటలు.అతడి పేరు రాజశేఖర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లా ముదిగిబ్బ మండలంలోని పట్నం పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్నారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ తన భర్త నుంచి విడాకులు తీసుకుంది. ఈ కేసులో భరణం ఇప్పించాలని ఆమె తరపున గిరిజన మహిళ పోలీస్ స్టేషన్ కు వెళ్ళింది. ఆ గిరిజన మహిళ చూసేందుకు అందంగా ఉండడంతో.. దీనిని అదునుగా తీసుకున్న రాజశేఖర్ ఆమెను ఇబ్బంది పెట్టడం మొదలుపెట్టాడు. తన కోరిక తీర్చాలని.. అప్పుడే న్యాయం చేస్తానని .. ఆలా చేయకపోతే తన నుంచి ఇబ్బందులు తప్పవని ఆమెను వేధింపులకు గురిచేసాడు. ఆమె నంబరు తీసుకుని రాత్రిపూట పదేపదే కాల్స్ చేసి ఇబ్బంది పెట్టేవాడు. అతడు నగ్నంగా మారి.. ఆమెను కూడా అలానే మారిపోవాలని ఒత్తిడికి గురి చేసేవాడు. తన భార్యను వదిలిపెట్టాలని ఆ గిరిజన మహిళ భర్త వేడుకున్నప్పటికీ ఎస్సై వినిపించుకునేవాడు కాదు. ఓసారి ఆమె అనంతపురం వెళ్ళింది. ఆమెను ఎస్ఐ వెంబడించాడు. తన వాహనంలో ఎక్కాలని ఒత్తిడికి గురిచేసాడు.రాజశేఖర్ వేధింపులు అంతకంతకు పెరిగిపోవడంతో ఆ మహిళ తనకు వీడియో కాల్ చేసినప్పుడు.. దానిని రికార్డ్ చేసింది. ఆ వీడియోలో ఎస్ఐ రాజశేఖర్ టవల్ తో ఉన్నాడు. ఆ మహిళతో అత్యంత అసభ్యకరంగా మాట్లాడాడు. అంతేకాదు తన ప్రైవేట్ పార్ట్స్ బయటికి తీసి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ వీడియో బయటికి రావడంతో ఎస్ఐ బాగోతం బయటకు వచ్చింది. ఈ విషయం ఉన్నతాధికారులు దృష్టికి వచ్చింది. దీంతో అతని వేకెన్సీ రిజర్వ్ కు బదిలీ చేస్తూ ఎస్పీ నిర్ణయం తీసుకున్నారు. అతని వ్యవహారంపై విచారణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

# జగన్ కు బిగిస్తున్న ఉచ్చు

విజయవాడ, ఆగస్టు 15, (

ఏపీ లిక్కర్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి జగనే సూత్రధారి అని సిట్ అధికారుల విచారణలో వెల్లడైంది. లిక్కర్ పాలసీలో మార్పు, అక్రమార్కుల నియామకాలు వంటి కీలక నిర్ణయాలన్నీ ఆయన్న కనుసన్నల్లోనే జరిగాయని సిట్ అనుబంధ చార్జ్‌షీట్లో వెల్లడించింది. ఈ కేసులో జగన్ సన్నిహితులు పలువురు అరెస్ట్ అయినా మద్యం కుంభకోణంపై టీడీపీ, జనసేన ముఖ్యులెవరూ మాట్లాడటం లేదు. చట్టం తన పని తాను చేసుకుని పోతుందన్నట్లు వ్యవహరిస్తున్నారు. మిత్రపక్షాలు సైలెంట్ అయినా బీజేపీ నేతలు మాత్రం వైసీపీని టార్గెట్ చేస్తున్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ సహా కాషాయ నేతలు బిగ్ బాస్ జగన్ అంటూ ముప్పేట దాడి చేస్తున్నారు. అసలు బీజేపీ అంత దూకుడు ప్రదర్శించడానికి కారణమేంటి? లిక్కర్ స్కాంలో జగన్ పాత్రపై సిట్ చార్జ్‌షీట్. ఆంధ్రప్రదేశ్‌లో అయిదేళ్లపాటు సాగిన మద్యం కుంభకోణంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ పాత్ర ఉందని సిట్ అధికారులు తమ అనుబంధ చార్జ్‌షీట్లో స్పష్టంగా పేర్కొంది. మద్యం వ్యాపారాన్ని అక్రమ సంపాదనకు రాజమార్గంగా మార్చుకోవడానికి మాజీ సీఎం జగన్ ఎలాంటి అనుచిత నిర్ణయాలు తీసుకున్నారో వెల్లడించింది. ఉన్నతాధికారుల సిఫార్సులను పట్టించుకోకుండా నియామకాలు చేపట్టారని స్పష్టం చేసింది. సీఎంఓ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీల ప్రమేయానికి సంబంధించి సిట్ అభియోగాలు మోపింది. తాజాగా అనుబంధ ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్. తాజాగా విజయవాడ ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు అనుబంధ చార్జ్ షీట్ దాఖలు చేశారు. గతంలో వేసిన చార్జ్‌షీట్లో ఏడుగురు వ్యక్తులు, 9 సంస్థలపై అభియోగాలు మోపగా.. అధనంగా ముగ్గురు నిందితులపై అభియోగాలు మోపింది. తాజా ఛార్జ్ షీట్లో హవాలా లావాదేవీలు, డొల్ల కంపెనీలకు సంబంధించిన నకిలీ డైరెక్టర్ల వివరాలు పొందుపరించింది. మొత్తానికి లిక్కర్ స్కాంలో జగన్ నిర్ణయాలే కీలకమని స్పష్టం చేసింది. అయినా టీడీపీ, జనసేన నేతలు చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నట్లు వ్యవహరిస్తున్నారే కాని.. వైసీపీ మందిమగాదుల్ని కాని, జగన్‌ని కాని టార్గెట్ చేయడం లేదు. అయితే మిత్రపక్షమైన బీజేపీ మాత్రం అదే పనిగా పెట్టుకోవడం ఆసక్తికరంగా మారింది. బీజేపీ, వైసీపీ ఒక్కటే అని ఎప్పటి నుంచో ప్రచారం. బీజేపీ.. వైసీపీ ఒక్కటే.. అన్న ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. దాన్ని ఎలాగైనా పోగొట్టాలని బిజెపి అష్టకష్టాలు పడుతోందట. తాజాగా లిక్కర్ స్కాంపై పదే పదే విమర్శలకు దిగుతోంది బిజెపి. ఒకవైపు టిడిపి మంత్రులకు చంద్రబాబు లిక్కర్ స్కాం పై మాట్లాడొద్దని ఆదేశాలిచ్చినా బిజెపి మాత్రం బిగ్ బాస్ జగనే అంటూ ముప్పేట దాడి చేస్తుంది. 2019 నుంచి 2024 వరకు ఎపిలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో కేంద్రం ఏ బిల్లు ప్రవేశపెట్టినా వైసిపి మద్ధతిచ్చింది. ప్రస్తుతం కూడా బీజేపీ అధిష్టానం తో మంచి రేపో నడుపుతుందన్న ప్రచారం జరుగుతోంది. ఆ క్రమంలో ఈ ప్రచారమే కూటమి ద్వితీయ శ్రేణి నేతల్లో కొంత ఆందోళన కలిగిస్తుంది. బీజేపీ ఏపి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్ కు కూడా అది తలనొప్పిగా మారిందంట. దీంతో కూటమి శ్రేణులకు ఎలాగైనా దగ్గరవ్వాలనే యోచనలో వైసిపి అధినేత జగన్ పై మాటల దాడి పెంచాలని బీజేపీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. గతంలో నాణ్యత లేని మద్యాన్ని ఎండగట్టిన పురంధేశ్వరి. గత వైసిపి పాలనలో జరిగిన అవినీతి ని ఎండగడుతూనే లిక్కర్ స్కాం ను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బీజేపీ నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. గతంలో పురంధేశ్వరి ఏపి బిజెపి అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో మద్యం తాగి చనిపోయి, మంచాన పడ్డవారి లెక్కలతో సహా ప్రభుత్వాన్ని ఎండగట్టారు. తాజాగా మాధవ్ కూడా ఆమె లైన్ లోనే వెళ్తూ లిక్కర్ స్కాం లో త్వరలో బిగ్ బాస్ జగన్ జైలుకు వెళతారంటూ మాట్లాడడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు బిజెపి మంత్రి సత్యకుమార్ తో పాటు ఆపార్టీ ఎమ్మెల్యేలు వైపిపి లిక్కర్ స్కాం పై ఆరోపణలు చేసన్తానే ఉన్నారు. లిక్కర్ స్కాంలో ఉన్న ఏ ఒక్కరు తప్పించుకోలేరంటూ మీడియా ముందు పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. కాని లిక్కర్ స్కాం పై టిడిపి అధినేత చంద్రబాబు మాత్రం ఆ పార్టీ మంత్రులను మాట్లాడవద్దని క్యాబినెట్‌లో చెప్పడం కొసమెరుపు. బీజేపీ విమర్శలపై స్పందించని వైసీపీ నేతలు. మరోవైపు లిక్కర్ స్కాం పై బిజెపి పదే పదే ఆరోపణలు చేస్తున్నా వైసిపి మాత్రం స్పందించడం లేదు. వరుస ఆరెస్టులు జరుగుతుంటే టిడిపి ని మాత్రం విమర్శిస్తున్నా బిజెపి జోలికి మాత్రం వెళ్లడం లేదు. దీంతో కమలనాధుల ఆరోపణలకు ప్రతిస్పందన లేకపోవడంతో బిజెపి, వైసిపి ఒక్కటే నంటూ గుసగుసలు వినబడుతూనే ఉన్నాయి. ఏదేమైనా ఆ ప్రచారానికి చెక్ పెట్టడానికి లిక్కర్ స్కాం తో పాటు ఇతర స్కాంలు, గతంలో జరిగిన పాలనపై వరుస పోరాటాలు చేయాలని, మాధవ్ తో సహా బిజెపి శ్రేణులు రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా బిగ్ బాస్ ను టార్గెట్ చేస్తూ అక్కడి మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులుగా పనిచేసిన వారిపై విమర్శలు గుప్పించాలని నిర్ణయించారట. ఈ నేపథ్యంలోనే వైసిపిపై బీజేపీ వర్గాలు ముప్పేట దాడి చేస్తున్నాయంట. చూడాలి మరి వైసిపి ని విమర్శించి ఏపీలో బలపడాలన్న బిజెపి ప్లాన్ సక్సెస్ అవుతుందా లేక బెడిసికొడుతుందా?

## బుడమేరుకు భారీ వరద ప్రవాహం

విజయవాడ, ఆగస్టు 15,

ఏపీకి భారీ వర్ష సూచన ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో.. సామాజిక మాధ్యమాల్లో ఒక ప్రచారం ప్రారంభం అయ్యింది. విజయవాడలోని బుడమేరుకు భారీ వరద ప్రవాహం వచ్చిందంటూ ప్రచారం నడుస్తోంది. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత ఏడాది విజయవాడలో వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. బుడమేరుకు గండిపడి విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రాణ నష్టం తో పాటు ఆస్తి నష్టం జరిగింది. సీఎం చంద్రబాబు వారం రోజులపాటు వరద సహాయక చర్యల్లో ఉండిపోవాల్సి వచ్చింది. అందుకే ఇప్పుడు బుడమేరుకు మరోసారి వరద ప్రవాహం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అయితే అది పుకారు మాత్రమేనని.. బుడమేరుకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదని జిల్లా అధికారులు ప్రకటించారు.గత ఏడాది సెప్టెంబర్ లో విజయవాడలో వరద ముంచెత్తిన విషయం ఇంకా కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది. బుడమేరు వాగుకు గండ్లు పడి వరద పోటెత్తగా.. దానికి కృష్ణ వరద కూడా తోడు కావడంతో విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. వారం రోజుల తర్వాత అక్కడ పరిస్థితి యథాస్థితికి వచ్చింది. అయితే నాడు ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. రోజుల తరబడి ఇళ్లకు పరిమితం అయ్యారు. ఆహారానికి కూడా అవస్థలు పడ్డారు. మంచినీరు కూడా దొరకకుండా పోయింది. రోజుల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే నాటి పరిస్థితిని గుర్తుచేసుకొని తాజాగా జరుగుతున్న ప్రచారంతో ఆందోళనకు గురయ్యారు విజయవాడ ప్రజలు.అయితే తాజాగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. అటు తెలంగాణలో సైతం భారీ వర్షాలు నమోదు అవుతున్నాయి. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో సైతం విపరీతమైన వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో బుడమేరులో నీటి ప్రవాహం పెరిగింది. కానీ గండ్లు పడే స్థాయికి మాత్రం లేదు. దీంతో సామాజిక మాధ్యమాల్లో బుడమేరుకు మళ్లీ వరద అంటూ ప్రచారం ప్రారంభం అయింది. విజయవాడ నగర ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉండే వారి బంధువులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. దీంతో కృష్ణాజిల్లా అధికారులు ప్రకటన జారీచేశారు. బుడమేరుకు మళ్లీ వరదనే పుకార్లను ఎవరు నమ్మవద్దు అంటూ విజ్ఞప్తి చేశారు. బుడమేరుకు ఎలాంటి ముంపు ప్రమాదం లేదని చెప్పుకొచ్చారు. ప్రజలు భయాందోళనలు చెందవద్దని కోరారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా బుడమేరు పరివాహక ప్రాంతాలపై నిఘా పెట్టింది. పర్యవేక్షణకు గాను అధికారులను నియమించింది

==============

## తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ నుండి 18 మంది గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్లకు ఇన్నోవేటర్ ఐడి కార్డులు అందజేత చేసిన.. మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్

కరీంనగర్, తెలంగాణ 15 ఆగస్టు, 2025: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ టీజీఐసీ, యొక్క 18 మంది గ్రామీణ ఆవిష్కర్తలను సత్కరించింది. ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా వీరికి ఇన్నోవేటర్ ఐడి కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఇన్నోవేటర్లు తమ ఆలోచనలను అంకుర సంస్థలుగా మార్చి, సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపిన తీరును కొనియాడారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీమ్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. ఈ ఐడి కార్డులు ఇన్నోవేటర్లకు ప్రత్యేక గుర్తింపుని, మరింత గుర్తింపుని తెస్తాయి. దీని ద్వారా వారు జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, సంస్థలు, మార్కెట్ అవకాశాలను సులభంగా పొందవచ్చు, తద్వారా వారి ఎదుగుదలకు, విజయానికి తోడ్పడతాయి.తమ సృజనాత్మక ఆలోచనలను విజయవంతమైన, ఆదాయం తెచ్చే సంస్థలుగా మార్చిన 18 మంది ఇన్నోవేటర్లను ఎంపిక చేశారు. వారి ఉమ్మడి ప్రయత్నాల ద్వారా మొత్తం రూ. 20 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఇది వారి శ్రమకు, తెలివితేటలకు నిదర్శనం. టీజీఐసీ వారి ప్రయాణంలో కీలక పాత్ర పోషించి, వారి కార్యకలాపాలను విస్తరించడానికి రూ. 1.75 కోట్లకు పైగా నిధులు సమకూర్చింది.సాధారణ గుర్తింపు కార్డుగా కాకుండా, ఈ కార్డులు కొత్త స్థాయి మద్దతు, గుర్తింపునకు మార్గదర్శిగా ఉపయోగపడతాయి. వీటి ద్వారా వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది, రాష్ట్ర, జాతీయ ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు ప్రాధాన్యత లభిస్తుంది. అంతేకాక, ఈ కార్డుల ద్వారా సంభావ్య పెట్టుబడిదారులు, సహకారులు, కస్టమర్లను పరిచయం చేసుకునే అవకాశం లభిస్తుంది, తద్వారా వారు తమ మార్కెట్‌ను విస్తరించుకోవచ్చు.ఈ సందర్భంగా టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీమ్ మాట్లాడుతూ. టీజీఐసీ లక్ష్యం ఎల్లప్పుడూ ప్రతి స్థాయిలోనూ ఇన్నోవేటర్లను ప్రోత్సహించడమే. ఈ ఐడి కార్డులు వారి సామర్థ్యంపై మా నమ్మకానికి, వారికి కొత్త అవకాశాలను తెరిచేందుకు చిహ్నం అని అన్నారు.కొత్తగా ప్రదానం చేసిన ఇన్నోవేటర్ ఐడి కార్డులు, గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్లకు అధికారిక గుర్తింపునిచ్చి, పెద్ద స్థాయిలో విజయం సాధించడానికి అవసరమైన సాధనాలను అందించడంలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ప్రత్యేక గుర్తింపు ద్వారా టీజీఐసీ ఈ వ్యవస్థాపకులకు మార్కెట్‌లో మార్గనిర్దేశం చేసి, వివిధ వేదికలలో గుర్తింపు పొందేందుకు తోడ్పడుతుందని లక్ష్యంగా పెట్టుకుంది.

# కేసీఆరే బెటర్. మూడ్ ఆఫ్ ది సర్వే

హైదరాబాద్, ఆగస్టు 15, ( జ

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటింది. సీఎంగా రేవంత్‌రెడ్డి పాలన తొలి ఏడాది వరకు బాగానే సాగినట్లు అనిపించింది. కానీ, ఇప్పుడు పెద్దగా పనులేమీ చేసినట్లు కనిపించడం లేదు. పథకాలు ముందుకు సాగడం లేదు. హామీలు అమలు కావడం లేదు. ఈ భావన ప్రజల్లో కనిపిస్తోంది. ఈ తరుణంలో మూడ్ ఆఫ్‌ది పీపుల్స్ అండ్ పబ్లిక్ సంస్థ నిర్వహించిన తాజా సర్వేలో సంచలన నిజాలు వెల్లడయ్యాయి. ఈ సర్వేలో ఏ సీఎం పాలన బాగుందని అడిగిన ప్రశ్నకు మెజారిటీ ప్రజలు కేసీఆర్‌కే ఓటు వేశారు. సర్వేలో ప్రజలు కేసీఆర్ పాలనకు 55.68% మద్దతు ఇవ్వగా, రేవంత్ రెడ్డికి 28.40% మాత్రమే మద్దతు లభించింది.కేసీఆర్ నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పాలన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి రాష్ట్ర అభివృద్ధికి గణనీయమైన కృషి చేసిందని చాలా మంది భావిస్తున్నారు. అందుకే సర్వేలో 55.68% మంది కేసీఆర్‌కు మద్దతు ఇచ్చారని తెలుస్తోంది. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఈ భావోద్వేగ కారణం ఇప్పటికీ ప్రజల మనసుల్లో బలంగా నాటుకుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ వంటి పెద్ద ఎత్తున నీటిపారుదల తాగునీటి పథకాలు, 24 గంటల విద్యుత్ సరఫరా వంటివి ప్రజల్లో సానుకూల ఆలోచన కలిగించాయి. రైతు బంధు, దళిత బంధు, ఆసరా పెన్షన్లు వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాయి. అవినీతి ఆరోపణలు మరియు పరిపాలనలో కొన్ని వివాదాలు కూడా ఉన్నప్పటికీ, సర్వే ఫలితాలు కేసీఆర్‌కు ఇప్పటికీ బలమైన మద్దతు ఉందని సూచిస్తున్నాయి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చింది. సర్వేలో 28.40% మద్దతు మాత్రమే రేవంత్ పాలనకు లభించింది. ప్రజల్లో ఒక విభాగం సానుకూల దృక్పథం ఉన్నప్పటికీ, ఇంకా చాలా మంది ఆయన పాలనను ఆమోదించలేదు. రేవంత్ రెడ్డి యువ నాయకుడిగా, డైనమిక్ నాయకత్వ శైలితో ప్రజలను ఆకర్షించారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు కొంత మద్దతు తెచ్చిపెట్టాయి. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, కుల గణన వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా వెనుకబడిన వర్గాల మద్దతు పొందే ప్రయత్నం చేస్తోంది. అయితే కేసీఆర్‌తో పోలిస్తే, రేవంత్ రెడ్డి పాలన ఇంకా కొత్తగా ఉంది, కాబట్టి ప్రజలు దీర్ఘకాలిక ఫలితాలను అంచనా వేయడానికి సమయం కావాలి. ఆర్థిక సవాళ్లు, వాగ్దానాల అమలులో జాప్యం వంటివి రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణంగా భావిస్తున్నారు.సర్వేలో కేసీఆర్‌కు 55.68% మరియు రేవంత్‌కు 28.40% ఓట్లు రావడం వెనుక రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలు కీలక పాత్ర పోషించాయి. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా కేసీఆర్‌కు ఉన్న బలమైన గుర్తింపు ఇప్పటికీ ప్రజల మనసుల్లో ఉంది. రేవంత్ రెడ్డి ఈ స్థాయి భావోద్వేగ కనెక్షన్‌ను ఇంకా సృష్టించలేదు. కేసీఆర్ పాలన దీర్ఘకాలంగా (2014?2023) ఉండడం వల్ల, ఆయన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సుపరిచితం. రేవంత్ పాలన ఇంకా పూర్తిగా స్థిరపడలేదు, దీని వల్ల ప్రజలు ఆయన పట్ల ఇంకా సంశయంతో ఉన్నారు. ఇటీవల కాంగ్రెస్ నిర్వహించిన ఒక సోషల్ మీడియా పోల్‌లో కూడా కేసీఆర్ పాలనకు 67% మద్దతు లభించిందని, రేవంత్‌కు తక్కువ మద్దతు లభించిందని సమాచారం. ఇది సర్వే ఫలితాలను బలపరుస్తుంది.

======================

# సింగిల్ విండో ఎన్నికలెప్పుడు

నిజామాబాద్, ఆగస్టు 15, (న

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఆ పాలకవర్గ పోస్టులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 905 సొసైటీలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి, చైర్మన్ తో పాటు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ప్రస్తుతం నడుస్తున్న పాలకవర్గం పదవీకాలాన్ని ఇదివరకే పొడిగించారు. అయితే ఈ పదవీకాలం మరో 6 నెలల పాటు పొడిగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ లోపు నామినేటెడ్ పద్ధతిలో పాలక ఏర్పాటుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించవచ్చని తెలుస్తోంది. ఈ పద్ధతి ఏపీ లో ఇదివరకే కొనసాగిస్తున్నారు. ఎన్నికల ద్వారా పాలకవర్గాన్ని గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. వారే ప్రస్తుతం కొసాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పాలకవర్గ చైర్మన్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరారు. సొసైటీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం కన్నా, నామినేటెడ్ పోస్టుల ద్వారా పదవి దక్కించుకోవడవే మంచిదని వారిలో కొంతమంది అభిప్రాయపడుతున్నారు. నామినేటెడ్ ద్వారా అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కువ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అవకాశముంటుందని పార్టీ నాయకులు సైతం సూచిస్తున్నారు. మార్కెట్ కమిటీ ల మాదిరిగా సొసైటీలకు కూడా రిజర్వేషన్ పద్ధతిలో పదవులను పంపిణీ చేయడం వల్ల పార్టీ నాయకులకు, మద్దతుదారులకు లాభం చేకూరుతుందని భావిస్తున్నారు. నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న వారితో పాలకవర్గాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ పదవులను పొందేందుకు సొసైటీలలో సభ్యత్వం ఉన్న విపక్ష మద్దతుదారులు కాంగ్రెస్ గడప తొక్కేందుకు ఆస్కారం ఉంటుందని భావిస్తున్నారు. ఆ విధంగా కూడా విపక్షాలకు మద్దతు పలికే వారిని తనవైపుకు తిప్పుకోవచ్చని వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది.ఏదో రూపంలో ఎన్నికలు రావాలని ఎదురుచూస్తున్న విపక్షాలు మాత్రం ఈ విషయంలో ఏ రకంగా స్పందించాలి అనే విషయంలో తర్జనభర్జన పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న విపక్షాలు పీఏసీఎస్ గురించి ప్రస్తుతం పట్టించుకునే స్థితిలో లేరని తెలుస్తోంది.రుణాలు చెల్లించని కారణంగా దాదాపు 14 లక్షల మంది ఓటర్లు ఓటు వేసే, పోటీ చేసే హక్కును కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా 905 సొసైటీలో ఉన్న 32,99,088 మంది ఓటర్లలో, 13,98,257 మంది ఓటర్లు బకాయిలు చెల్లించని కారణంగా ఓటు వేసే లేదా పోటీ చేసే హక్కులను కోల్పోయారు. దీని ఫలితంగా ఓటర్ల సంఖ్య గణనీయంగా 43% తగ్గి 19,00,831కి చేరుకుంది.

ఆర్థిక ఇబ్బందులు కాకుండా, లక్షలాది మంది రైతులు రుణ బకాయిలు తిరిగి చెల్లించకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రుణమాఫీ కోసం ఎదురుచూడటమే కారణమని, అప్పటి అధికార పార్టీ కేవలం తమ అభ్యర్థులను నామినేట్ చేయడం ద్వారా ఎన్నికల్లో గెలవడంపై మాత్రమే దృష్టి పెట్టిందనే విమర్శలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఏవిధంగా వ్యవహరిస్తుందో వేచి చూడాలి.

==========

# 15 మరో 6 నెలలు పొడిగింపు

కరీంనగర్, ఆగస్టు 15జ

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పొడగించిన పదవీకాలం గురువారంతో ముగిసింది. ప్రభుత్వం మరోమారు ఆరు నెలలపాటు పొడగిస్తూ జీవో ఎంఎస్ నెం. 836ను జారీ చేసింది. కరీంనగర్ సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో ఉన్న నాలుగు జిల్లాల్లోని 131 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు కొనసాగుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 131 పీఏసీఎస్లకు 2020 ఫిబ్రవరి 12న ఎన్నికలు జరిగాయి.ఆ తర్వాత సహకార సొసైటీల పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వీటి ఐదేళ్ల గడువు ఈ సంవత్సరం ఫిబ్రవరి 13న ముగియగా, ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లకుండా ఆరు నెలల పదవీకాలం పొడగించింది. ఈ ఆరు నెలల పదవీకాలం గురువారం ముగియగా మరోమారు పొడగించడంతో సహకార సంఘాల ఎన్నికలను ప్రభుత్వం ఇప్పట్లో నిర్వహించే ఆలోచనలో లేనట్లు స్పష్టమయింది. కరీంనగర్ జిల్లాలో 30, జగిత్యాల జిల్లాలో 51, రాజన్న సిరిసిల్లలో 22, పెద్దపల్లి జిల్లాలో 28 పిఏసిఎస్ లు ఉన్నాయిజిల్లాల పునర్విభజన అనంతరం కూడా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉమ్మడి జిల్లా పరిధిలో కొనసాగుతుంది. జిల్లా పరిషత్, మండల పరిషత్ ల విభజన జరిగింది కానీ, అప్పటి ప్రభుత్వం ఆర్బీఐ నుండి ప్రత్యేక చట్టం తీసుకురాకపోవడంతో ఉమ్మడి జిల్లా పరిధిలోనే నేటికి కొనసాగుతూ వస్తుంది. అయితే సొసైటీల బలోపేతం, సహకార సంఘాల వ్యవస్థ పటిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించిన నేపథ్యంలో ఎన్నికలు ఇప్పుడే నిర్వహించే ఆలోచన చేయకుండా పదవీకాలం పొడగించింది. ఈ పదవీకాలం పొడగింపు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న ఎక్కువ మంది పీఏసీఎస్ చైర్మన్లు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ల పదవులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారే కొనసాగనున్నారు.కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షునిగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కొండూరి రవీందర్ రావు కొనసాగుతున్నారు. ఆయన బీఆర్ఎస్ హయాంలో టెస్కాబ్ తెలంగాణ సహకార సంఘం అధ్యక్షునిగా కొనసాగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులు కొనసాగిన అనంతరం ఆయనపై అవిశ్వాసానికి టెస్కాబ్ డైరెక్టర్లు సిద్ధం కావడంతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. ఆయన ప్రస్తుతం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షునిగా సేవలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉన్నప్పటికి ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా ఆయనకు మరో ఆరు నెలలు చైర్మన్ గా పనిచేసే అవకాశం దక్కింది.

ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్ల వ్యవహారం నడుస్తుండడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ అమలుచేసి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని చూస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలుత సర్పం, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి తదనంతరం సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకే పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడగించింది

========

## చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో ఘనంగా జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు – జాతీయ జెండాను ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి

దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో ఘనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా వందన కార్యక్రమంలో అల్లు అరవింద్, సాయి ధరమ్ తేజ్, సుస్మిత, మెగా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు.



ప్రతి భారతీయుడికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మన పూర్వీకులు సాధించిన ఈ విలువైన స్వాతంత్ర్యాన్ని ఆనందంగా జరుపుకుందాం. ఈ స్వేచ్ఛ మన ప్రతిభ, అభివృద్ధికి బలాన్ని ఇచ్చి, మన దేశం ఎప్పటికీ ముందుకు సాగడానికి దోహదం చేయాలి. జై హింద్.

## నేటి బాలలే....రేపటి పౌరులు.... వరుణ్ హైస్కూల్ లో రెప రెప లాడిన మువ్వన్నెల జెండా.... జెండా ఎగురవేసిన ఎంపీపి.సి.వీరనారాయణరెడ్డి..

బ్రహ్మంగారిమఠం ఉ

నేటి బాలలే రేపటి పౌరులని బ్రహ్మంగారిమఠం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు చిలేఖాంపల్లి వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగరు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వీరనారాయణరెడ్డి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1947 ఆగస్టు 14 వ తారీకు అర్ధరాత్రిన మనకు స్వాతంత్రయాన్ని బ్రిటిష్ వారు ప్రకటించారని అప్పటినుండి మనకు మనవే రాజ్యాంగాన్ని సిద్ధం చేసుకుని మన దేశాన్ని మనవే పాలించుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఆనాడు ఎందరో మహానుభావులు మహాత్మా గాంధీ ,జవహర్లాల్ నెహ్రూ, లాలా లజపతిరాయ్, ఝాన్సీ లక్ష్మీదేవి, సర్దార్ వల్లభాయ్ పటేల్ ,శివాజీ ,అల్లూరి సీతారామరాజు ,తదితర ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనకు స్వతంత్రత వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు మనం మూడు రంగుల జెండా ను ఆగస్టు 15న ఎగురవేసుకొని





జెండా పండుగను జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. యావత్ భారతదేశం అంతటా ఈ జెండా పండుగను ప్రజలందరూ ఎంతో అంగరంగ వైభవంగా ఆనందంగా నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న చందంగా విద్యార్థినీ విద్యార్థులందరూ చదువులో బాగా రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి ఉన్నతాధికారులుగాను, రాజకీయ నాయకుల గాను ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. అలా మీరందరూ ఉన్నత స్థాయికి ఎదగాలంటే మొక్కై వంగనిది మానై వంగునా అన్న చందంగా మీరు కూడా చిన్నప్పటి నుంచే మంచి క్రమశిక్షణతో ఓ పద్ధతి ప్రకారం ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో బాగా చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎలిచర్ల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మన స్వతంత్ర కోసం ఎందరో మహానుభావులు పోరాటాలు చేసి జైళ్లకు వెళ్లారని మరికొందరైతే తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి అసువులు బాషారని అటువంటి మహానుభావులను మనం ఇప్పుడు స్మరణకు తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ అంకితభావంతో గురువులు చెప్పిన అంశాలను గుర్తుపెట్టుకొని మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అప్పుడే మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ,విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మీరు మంచి పేరు తెచ్చినట్టు అవుతుందని తెలిపారు. అంతకుముందు విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల నుంచి ర్యాలీగా బయలుదేరి పురవీధులలో విద్యార్థిని, విద్యార్థులు మూడు రంగుల జెండాలను చేత పట్టుకుని, డప్పు వాయిద్యాలు వాయిస్తూ బోలో స్వతంత్ర భారత్ మాతాకీ జై, జై భారత్, జై జై భారత్, వుయ్ లవ్ ఇండియా అనే నినాదాలతో ,కేరింతలు కొడుతూ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక రకాలైన దేశభక్తి గేయాలను ఆలపిస్తూ సూపర్లను విద్యార్థినీ విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు దేశం కోసం పోరాడిన అనేకమంది మహానుభావుల గురించి మాట్లాడారు. పంద్రాగస్టు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులందరికీ పాఠశాల కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రణయ్ కుమార్ ల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఆ తర్వాత విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం జాతీయ గీతం ఆలాపన చేసి ఈ కార్యక్రమాన్ని ముగించి పాఠశాలకు సెలవుల ప్రకటించారు.

## గ్రామాల్లో యూరియా కష్టాలు

మెదక్,ఆగస్టు 15, (న్యూస్ పల్స్)

పంటల సాగు ప్రారంభం నుంచే రైతులు ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల సహకార కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు ప్రతి రోజు భారీగా సంఖ్యలో బారులు తీరుతున్నారు.నంగునూరు మండలంలో గత వానాకాలంలో 25,878 ఎకరాల్లో సాగు చేయగా, అప్పట్లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయ్యింది. కానీ, ఈసారి 25,750 ఎకరాలకు సాగు అంచనా వేసి, 1800 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అయితే, ఇప్పటివరకు కేవలం 1100 మెట్రిక్ టన్నులు మాత్రమే నంగునూరు మండల కేంద్రానికి సరఫరా అయ్యింది.యూరియా సరఫరాలో ఎంత జాప్యం జరుగుతోందో స్పష్టమవుతోంది. రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందించకుండా, నిబంధనలతో ఇబ్బందులకు గురిచేయడంపై రైతులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.నంగునూరు మండలంలో రైతులు యూరియా కోసం పడుతున్న పాట్లు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. గతంలో యూరియా పంపిణీ ఇంతటి గందరగోళానికి దారితీయలేదని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. నాటి కేసీఆర్ ప్రభుత్వం రైతుల అవసరాలను గుర్తించి, యూరియాను నేరుగా ఇంటికే సరఫరా చేసేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీలో ప్రభుత్వం ఓటీపీ విధానం మాకు తలనొప్పిగా మారింది. బస్తాలు మాకు నేరుగా ఇవ్వకుండా, ఓటీపీ విధానం ద్వారా ఇస్తున్నారు. ఒక్కరికి సుమారు 20 నిమిషాల సమయం పడుతుంది. చాలా సందర్భాల్లో సర్వర్ పనిచేయకపోవడం వల్ల గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. ఓటిపి విధానం తక్షణమే రద్దు చేయాలి.

## పిల్లి కలవ్వ, రైతు, కోనాయిపల్లి.

గడిచిన 10 సంవత్సరాలలో పొలం పనులు వదిలి ఎరువుల కోసం పరుగులు పెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఏ ఇబ్బంది లేకుండా సకాలంలో యూరియా దొరికేది, అందుకే పంటలు కూడా మంచిగ పండేవి. యూరియా మస్తుగ దొరికేది. ఇప్పుడు ఎరువుల కోసం ఎంత తిరిగినా దొరకతలేవు. నాటి ప్రభుత్వం మంచిగ చేసేది, ఇప్పుడైతే మమ్మల్ని మస్తు బాధ పెడుతున్నారు.యూరియా దళారులకు చేరొద్దని ఉద్దేశంతో ఓటీపీ విధానం ప్రభుత్వం అమలు చేసింది. ఈసారి అగ్రికల్చర్ కి మాత్రమే 1800 మెట్రిక్ టన్నుల యూరియా నివేదిక పంపించాం. మండలంలో ప్రస్తుతానికి వరి 18,500 ఎకరాల్లో సాగు చేశారు.రైతులు యూరియా వినియోగంపై స్పష్టమైన సమాచారం కోసం ఒక పాస్ బుక్కు రెండు యూరియా సంచులు మాత్రమే ఇవ్వాలని ఆదేశాలున్నాయి. యూరియా ఏ రోజు వస్తుందని ఒక రోజు ముందస్తుగానే రైతులకు సమాచారం అందిస్తున్నాము. యూరియా నిల్వ లేకుండా రైతులకు వెంటనే సరఫరా చేస్తున్నాము.

## మూసీనీ ముంచెత్తుతున్న వరద

హైదరాబాద్, ఆగస్టు 15, (న్యూస్ పల్స్)

వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు హిమాయత్‌సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. గురువారం అధికారులు 9 గేట్లను ఎత్తి నీటిని వదలడంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. పరివాహక ప్రాంతాలను ముంచెత్తింది. వందలాది ఇళ్లు నీట మునిగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వలిగొండ, నల్లగొండ, కోదాడ, నకిరేకల్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది.దీంతో పలు చోట్ల ప్రధాన రహదారులను మూసివేశారు. ఉస్మాన్ సాగర్ జలాశయంలోకి కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. అలాగే నాగార్జున సాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం జలాశయం నుంచి భారీగా వరద వస్తుండటంతో అధికారులు 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో ఏడుపాయల వన దుర్గభవాని ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలెం వాగులో కొట్టుకుపోయి మహిళ మరణించింది.

## దేశ బాధ్యతను గుర్తు చేసుకునే రోజు పవన్ కళ్యాణ్

కాకినాడ

కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆయన సతీమణి లిజనోవాపాల్గొన్నారు... జాతీయ పతకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది అమరుల త్యాగాల ద్వార వచ్చిన ఈస్వాతంత్ర్యం వేడుకల వేళ తాము ఆనందించాల్సిన దానికంటే,దేశ బాధ్యతను గుర్తు చేసుకునే రోజు అని , ఇలాంటి బాధ్యతే తనను ఈ రోజు ఈ స్థానంలో నిలబెట్టిందని గుర్తు చేశారు. అలాగే కాకినాడ జిల్లాకు చెందిన పలువురు స్వాతంత్ర్య యోధులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ గుర్తు చేశారు. దీంతో పాటుగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, డొక్క సీతమ్మ గారి పేరు మీద మధ్యాహ్న భోజనం, ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల గురించి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

# జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే మొగ్గు

హైదరాబాద్, ఆగస్టు 15, (న్యూస్ పల్స్)

తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. గతేడాది కూడా కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది. ఇది కూడా బీఆర్ఎస్ స్థానమే. కానీ, ఉప ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చేస్తోంది. నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ సర్వే ప్రకారం, ప్రజల అభిప్రాయాలు, పాలక పార్టీపై సంతృప్తి, అభ్యర్థులు ఎవరే ఆసక్తిని చాలా మంది కనబర్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా అధికారంలో ఉంది. సర్వే ప్రకారం, రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి విషయంలో 28.40% మంది మాత్రమే మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీ, తులం బంగారం, రూ.4 వేల పెన్షన్, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు అమలులో లోపాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. 'అప్పులు' అనే సాకుతో ఈ హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లో విద్యుత్ కోతలు, తాగునీటి కొరత, రోడ్ల గుంతలు, వీధి లైట్ల సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు ప్రజల అసంతృప్తికి కారణాలుగా నిలుస్తున్నాయి.సర్వే ప్రకారం, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి సునీతమ్మకు 46.60% మంది మద్దతు తెలిపారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యురాలిగా సునీతమ్మకు సానుభూతి ఓట్లు లభించే అవకాశం ఉంది. గోపీనాథ్ గతంలో ఈ నియోజకవర్గంలో మూడుసార్లు విజయం సాధించడం, స్థానికంగా ఆయనకు ఉన్న పట్టు ఈ అనుకూలతకు కారణం.కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, నవీన్‌యాదవ్ టికెట్ ఆశిస్తున్నారు. ఈ సర్వేలో అజారుద్దీన్‌కు 22.72%, నవీన్ యాదవ్‌కు 15.90% మద్దతు లభించింది. అజారుద్దీన్‌కు ముస్లిం సామాజిక వర్గం నుంచి బలమైన మద్దతు ఉంది, అయితే నవీన్ యాదవ్ కుల, మత, పార్టీలకు అతీతంగా స్థానికంగా మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. కాంగ్రెస్‌లోఇద్దరి మధ్య టికెట్ కోసం పోటీ ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కీలకం కానుంది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 4.54% మద్దతు ఉండగా, 12.5% మంది తమ అభిప్రాయం వెల్లడించకపోవడం గమనార్హం.సర్వేలో 65.90% మంది బీఆర్ఎస్ మేనిఫెస్టో హామీలను అమలు చేయగల సామర్థ్యం కలిగి ఉందని భావించారు. కాంగ్రెస్‌కు 17.04%, బీజేపీకి 3.40% మద్దతు లభించగా, 13.65% మంది ఈ అంశంపై నిర్ణయానికి రాలేదు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యం ఈ అభిప్రాయానికి బలం చేకూర్చింది. కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో నమ్మకం తగ్గడం ఈ ఫలితాల్లో స్పష్టమవుతోంది. ఇక పార్టీల పరంగా చూస్తే బీఆర్ఎస్‌కు 44.91%, కాంగ్రెస్‌కు 37.33% మద్దతు ఉంది. ఇతర పార్టీలకు 0.55%, నోటాకు 0.85% మద్దతు తెలిపారు. కానీ 13.02% మంది తమ అభిప్రాయాన్ని తెలపలేదు. బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు, గత పాలన ఘనతలు అనుకూల కారకాలుగా ఉన్నాయి. అయితే, కాంగ్రెస్ అధికారంలో ఉండటం, స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకునే అవకాశం దానికి బలం చేకూర్చుతోంది. ప్రజల్లో ఒక వర్గం 'అధికార పార్టీకి ఓటు వేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి' అనే భావనలో ఉంది.

# పాలేరు పొంగింది

ఖమ్మం, ఆగస్టు 15, (న్యూస్ పల్స్)

కొద్దిరోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాలలో కూడా భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరు విపరీతంగా వస్తున్నది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చెరువులు, వాగులు, కుంటలు నిండుగా నీటితో కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే మత్తళ్లు దునుకుతున్నాయి. దీంతో రైతులు ఉత్సాహంగా వరి నాట్లు వేస్తున్నారు. వరి నాట్లు పూర్తయిన చోట కలుపులు తీస్తున్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధాన నీటి వనరులలో ఒకటి పాలేరు రిజర్వాయర్. కృష్ణా నీటిని నిల్వ చేసేందుకు ఈ రిజర్వాయర్ నిర్మించారు. ఈ రిజర్వాయర్ కు నాగార్జునసాగర్ నుంచి నీరు వస్తుంది. ఈ నీటి ద్వారా పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గాలకు తాగునీరు అందుతుంది. కల్లూరు, బోనకల్, పాలేరు, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, పెనుబల్లి, తల్లాడ, కొణిజర్ల వంటి మండలాల్లోని పంట పొలాలకు సాగునీరు అందుతుంది. ఈ రిజర్వాయర్ కు కృష్ణానది నుంచి మాత్రమే కాకుండా.. చుట్టుపక్కల ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే వచ్చే వరదతో కూడా నిండుతుంది.. పాలేరు రిజర్వాయర్ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నిండింది. నిండడం మాత్రమే కాదు అలుగు కూడా పాడుతోంది. ఈ రిజర్వాయర్ పరిధిలో వేలాది ఎకరాల ఆయకట్టు ఉంది. ఆ ఆయకట్టుకు ఈ సంవత్సరం ఢోకా లేకుండా పోయింది.రిజర్వాయర్ అలుగుపడుతున్న నేపథ్యంలో పక్కనే ఉన్న నాయకన్ గూడెం ఏరులో ఆ నీరు ప్రవహిస్తోంది. దీంతో ఖమ్మం జిల్లా పోలీసులు అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఎందుకంటే నాయకన్ గూడెం నుంచే సూర్యాపేట, దాని మీదుగా హైదరాబాద్ వెళ్లాల్సి ఉంటుంది. గతంలో నాయకన్ గూడెం ఏరు పారుతున్న సమయంలో ప్రమాదాలు జరిగాయి. ఈసారి అటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండడానికి అక్కడి పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.. పాలేరు అలుగు పోస్తున్న నేపథ్యంలో.. ఆ దృశ్యాలను చూసేందుకు పర్యాటకులు వస్తున్నారు.

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

**1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 02 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ**

**మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా జిల్లా మహిళలకు 155 కోట్ల 80 లక్షలు ఆదా**

**అర్హులందరికీ గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాల అమలు**

**జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జా**

పెద్దపల్లి

ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల లో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసా రు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. మహిళలపై భారం పడకుం డా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 18 వేల 397 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడి పై సరఫరా చేసి సంబంధిత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సిడీ సోమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తు న్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 85 కోట్ల 24 లక్షల రూపాయల ను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,966 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సోంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మన జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి 19 కోట్ల 52 లక్షల రూపాయలను నిర్మాణాలు జరుపుకుంటున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల లో జమ చేశామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవాని కి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబా ల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 2 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని ఆయన అన్నారు. యాసంగి సీజన్ లో 62 వేల 621 మంది రైతుల వద్ద నుండి రూ.926 కోట్ల విలువ గల 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల లోగా చెల్లింపులు చేసామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 3158 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు 4 కోట్ల 70 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. కూనారం ఆర్.ఓ.బిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ పనులకు క్రింద ప్రస్తుత సంవత్సరం 44 వేల 986 కుటుంబాలకు 11 లక్షల పని దినాల ఉపాధి కల్పించి 59 కోట్ల 55 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కేటగిరిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డు లభించిందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామ ని, అమృత పథకం 2.0 క్రింద 293 కోట్ల 84 లక్షలతో ఫీవర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి జిల్లాలో 28 వేల 550 మంది రోగులకు 68 కోట్ల 67 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సల ను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం.

## బూరుగుపల్లిలో బీఆర్ ఎస్ జాతీయ జెండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి

ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆవరణలో చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం అయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమరయో ధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.స్వాతంత్ర్య భారతంలో ప్రత్యేక రాష్ట్రంగా నిలిచిన తెలంగాణ, పదేళ్ల అనతి కాలంలోనే దేశానికీ ఆదర్శంగా నిలిచిందని,తెలంగాణా గడిచిన రెండు సంవత్సారాలలో కేంద్రంలో బీజేపీ,రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనలో గ్రహణం పట్టిన చంద్రుడిలా అయ్యింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు కరబూజ తిరుపతి గౌడ్,సాగి మైపాల్ రావు, దూలం శంకర్ గౌడ్, దూలం చైర్మన్ మల్లేశం గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, దూలం డీలర్ బాల గౌడ్, గడ్డం అంజయ్య, గడ్డం స్వామి,అనందాసు తిరుపతి, పలువురు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతాజీ స్టేడియంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మణుగూరు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రావులపల్లి రామ్మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నేతాజీ వాకర్స్ క్లబ్ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ వైద్యులు సునీల్ రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో వాకర్స్ మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని 35 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రామ్మూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని ఈ రక్తదాన శిబిరం ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టొచ్చని అన్నారు. నేతాజీ వాకర్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి వడ్డానం రమేష్, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఎన్. విజయభాస్కర్ రెడ్డి,పుచ్చకాయల శంకర్,కటకం సతీష్ యాదగిరి గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్, శంకర్, అమర కిరణ్, ఏలియా, రామ్ రెడ్డి, నాగేశ్వరరావు, సుమన్, అలవాల రాంబాబు, దేశబోయిన తిరుపతిరావు, వంగా సంతోష్, తిరుమల శ్రీనివాసరావు, కనుకు రమేష్, రామకృష్ణ,రావులపల్లి ప్రభాకర్ తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు

## భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటం -సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటమని, ఎందరో త్యాగాలకు ప్రతీక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో త్యాగాలకు ప్రతీక మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు.అహింస సిద్ధాంతాన్ని నమ్మి ఏకతాటిపై నడిపించిన గాంధీ కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారన్నారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారనీ అన్నారు.స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని అన్నారు. సంఘం ద్వారా రైతులకు అన్ని రకాల సేవలందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి మొనీడయ్య, దేవల్ల విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ప్రముఖ న్యాయవాది ఇనుముల సతీష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ, మాజీ ఉపాధ్యక్షులు శ్రీపతి బానయ్య, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, మూల పురుషోత్తం రెడ్డి,వొడ్నాల శ్రీనివాస్, అజీమ్ ఖాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూసీకి పోటెత్తిన వరద

## హిమాయత్‌సాగర్ 9 గేట్లు ఎత్తివేత

వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్‌లోని జం ట జలాశయాల్లో ఒకటైన హిమాయత్ సాగర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరు తోంది. గురువారం ఉదయం నుంచి వరద ప్రవా హం అంతకంతకూ పెరగడంతో, అధికారులు మొదట 11 గేట్లను ఎత్తి నీటిని మూసీ నదిలోకి వదిలారు.సాయంత్రానికి ఇన్‌ఫ్లో 9000 క్యూసెక్కులు కొద్దిగా తగ్గడం తో రెండు గేట్లను మూసివేశారు. ప్రస్తుతం 9 గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి, 12,042 క్యూసెక్కుల నీటిని దిగువకు విడు దల చేస్తున్నారు. దీంతో మూసీ నదికి ఒక్కసారిగా వరద పోటెత్తింది. ఉగ్రరూపం దాల్చి న మూసీ పరివాహక ప్రాంతాలను ముంచెత్తింది. దీంతో ముసారాంబాగ్, జియాగూడ ప్రాంతాల్లోని ప్రధాన రహదా రులను మూ సివేశారు.మూసీ ఉధృతికి మూసానగర్, శంకర్ నగర్ బస్తీలు నీట మునిగాయి. ఈ రెండు ప్రాంతాల్లో కలిపి 127 ఇళ్లలోకి వరద నీరు చేరింది. జీహెచ్ ఎంసీ, రెవెన్యూ, డీఆర్‌ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయ క చర్యలు చేపట్టాయి. ముసానగర్‌లోని 110 మందిని, శంకర్ నగర్‌లోని 290 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వీరి కో సం సమీపంలోని కమ్యూనిటీ హాళ్లు, ప్రభు త్వ పాఠశాలల్లో మొత్తం ఆరు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంకా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు రావాలని అధికారులు మైకుల ద్వారా హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

రహదారుల మూసివేత

మూసీ వరద ప్రవాహం కారణంగా అధికారులు ముందు జాగ్రత్త చర్యగా పలు ప్ర ధాన రహదారులను మూసివేశారు. మూసీ పై ఉన్న ముసారాంబాగ్ బ్రిడ్జిని పూర్తిగా మూసివేసి, వాహనాలను దారి మళ్లించారు. జియాగూడ నుంచి పురానాపూల్‌కు వెళ్లే రహదారిని కూడా మూసివేశారు. హిమాయత్‌సాగర్ నీటి విడుదల కారణంగా రాజేంద్రనగర్ వద్ద ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డుపైకి వరద నీరు చేరడంతో, పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వాహన రాకపోకలను నిలిపివేశారు.మూసీ నదిలో ఉన్న దోభీఘాట్‌లను కూడా మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉండగా.. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, బోరబండ, ఎస్‌ఆర్ నగర్, సనత్‌నగర్‌తో సహా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తిన అధికారులు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ డ్యామ్‌కు జాతీయ జెండాను ప్రతిబింబించేలా మూడు రంగుల రూపంలో విద్యుత్ బల్బులను అమర్చి, నీటిని విడుదల చేశారు. 26 గేట్ల నుంచి మువ్వన్నెల జెండా రంగులతో గురువారం రాత్రి నీటిని విడుదల చేశారు. కాగా నాగార్జునసాగర్‌కు శ్రీశైలం జలాశయం నుంచి 1,72,774 క్యూసెక్కుల వరద ఉధృతి కొనసాగుతున్నది.అధికారులు 26 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,03,502 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదలచేస్తున్నారు.

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.40 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్ధ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305.7464 టీఎంసీల నీరు నిల్వ ఉంది. తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి చెందిన మెదక్ జిల్లాలోని ఏడుపాయల వన దుర్గభవాని ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణం శాఖ హెచ్చరికతో పాటు సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేయడంతో మంజీరా నదిలో వరద ప్రవాహం విపరీతంగా పెరిగింది. దీంతో ఆలయం ముందు పాయలో వరద భారీగా ప్రవహిస్తున్నది. దీంతో గురువారం ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. భక్తుల కోసం ఆలయ ప్రధాన ద్వారం వద్ద రాజగోపురంలో దుర్గాభవాని అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ప్రధాన ఆలయం వైపు ఎవరు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

నిండుకుండలా మారిన ఉస్మాన్ సాగర్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రంగారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలో ప్రధానమైన మూసీ, ఈసీ వాగులు ఉధృతంగా పారుతున్నాయి. ఈసీ మొయినాబాద్ మండలం వెంకటపూర్ వద్ద బ్రిడ్జికి ఆనుకొని పారుతోంది. ఉస్మాన్ సాగర్ జలాశయంలోకి కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. పూర్తిస్థాయి నీటి మట్టం 1,790 అడుగులు కాగా ప్రస్తుతం 1,784.6 అడుగులకు చేరింది. మరో 5.4 అడుగులు చేరితే పూర్తిస్థాయి(3.9 టీఎంసీలు) నీటిమట్టానికి చేరుకుంటుంది.

ప్రస్తుతం మూసీ నుంచి 6,800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. ఈ వరద ఇలాగే కొనసాగితే నేడో రేపో గేట్లు ఎత్తే అవకాశం కనిపిస్తోంది. చేవెళ్ల డివిజన్ పరిధిలో వాగులు, చెక్ డ్యాములు పొంగిపొర్లుతున్నాయి. కొత్తూరు మండలం గూడూరు గ్రామంలోని రామయ్య చెరువు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుంది. కాశన కుంట, చింత్ చెరువు, ఉప్పరవాని కంట, బేస్తవాని కుంట ఇప్పటికే అలుగు పారుతున్నాయి.వరద ఉధృతికి కొందుర్గు గంగన్న గూడెం రహదారిపై పెద్దపెద్ద గుంతలు పడటంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అయ్యవారిపల్లి వాగు ప్రమాదకరం ప్రవహిస్తుండటంతో పలు గ్రామలకు రాకపోకలు స్తంభించాయి. షాద్ నగర్ పరిధిలోని నాగులపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో వరద పొంగుతుండటంతో ఈ ప్రాంతాలకు కనెక్షన్ కట్ అయ్యింది. వాగుల వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రజలు వెళ్లకుండా పోలీసులు కావలా ఉంటున్నారు.ఆమనగల్, కడ్తల, తలకొండపల్లి,మాడుగుల, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్మెట్, మహేశ్వరం లో ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్నాయి. మీర్పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ లో పలు లోతట్టు కాలనీలో నీట మునిగాయి. తుక్కుగూడ శ్రీశైలం,హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారిపై అర్ధరాత్రి నుంచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

## -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

గౌతు లచ్చన్న భారతదేశంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గొపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది.ఈతచెట్లను కోత వేసి కల్లు నుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. వివిధ పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్లంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా మంచి మనిషీ ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశాడు.

# అంబేద్కర్ కోనసీమలో అరుదైన ఆనంద ఘట్టం ?

## ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మ

కొత్తపేట

అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలోని భాస్కరా పిల్లల ఆసుపత్రిలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. అమలాపురం ఈదరపల్లికి చెందిన కుంపట్ల దుర్గ ? సతీష్ దంపతులకు పెళ్లయి రెండు సంవత్సరాలైనా సంతానం కలగలేదు. తదుపరి, వారు కొత్తపేటలోని భాస్కరా చిల్డ్రన్స్ ఐవీఎఫ్ ఆసుపత్రి డాక్టర్ ప్రదీప్తి కరణను సంప్రదించగా, ఆమె వైద్యంతో గర్భధారణ సాధ్యమైంది. స్కానింగ్లో ఒకే గర్భంలో ముగ్గురు పిల్లలు ఉన్నట్లు గుర్తించి, ఇది కొంత ప్రమాదమని వైద్యులు హెచ్చరించారు. అయితే తల్లిదండ్రులు ధైర్యంగా ముందుకు వచ్చారు. ఎనిమిదో నెలలో నొప్పులు రావడంతో, డాక్టర్ ప్రదీప్తి కరణ బృందం ఆపరేషన్ చేసి సురక్షితంగా ముగ్గురు పసికందులను బయటకుతీశారు. మొదట అమ్మాయి. తరువాత అబ్బాయి. చివరిగా అమ్మాయి పుట్టింది. ప్రస్తుతం తల్లి, పిల్లలు క్షేమంగా ఉన్నారు. పిల్లలను అదే ఆసుపత్రిలోని పిల్లల వైద్యులు మెంటే శ్రీధర్ ప్రత్యేక పర్యవేక్షణలో పరిశీలిస్తున్నారు.ఇదే ఆసుపత్రిలో గతంలో కూడా ఒకే కాన్పులో ముగ్గురు అమ్మాయిలు పుట్టిన సంఘటన చోటుచేసుకుంది.తాజాగా ముగ్గురు పిల్లలు పుట్టడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ??

# వానలు ఇక చాలు దేవుడా

సికింద్రాబాద్.

వానలు ఇక చాలు అని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి వరుణ దేవుడ్ని వేడుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు బోయిన్ పల్లి లోని తన నివాసం వద్ద, బోయిన్ పల్లి కూడలి లో మల్లారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు అతి భారీ వర్షాలు కురిసాయని తెలిపారు. పాడి పంటలు పండడానికి ఈ వర్షాలు చాలని అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పార్టీ మారడంలేదు పైలట్ రోహిత్ రెడ్డి

వికారాబాద్

ఇటీవల తన పలు మీడియాలలో , పత్రికలలో తాను పార్టీ మారుతున్నట్లు వచ్చిన కథనాలను వికారాబాద్ జిల్లా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విదేశాల నుంచి వీడియోలను రిలీజ్ చేశారు. గువ్వల బాలరాజును తాను పంపిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను కూడా పార్టీ వీడుతున్న దానిపై కూడా మండిపడ్డారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేశారు.

# పంట పొలాలలో కెమికల్ జలాలు...రైతుల ధర్నా

సంగారెడ్డి జిల్లా

బొంతపల్లి పారిశ్రామిక వాడలో కెమికల్ జలాలు ఎరులై పారుతున్నాయి. గత మూడురోజులగా కురుస్తున్న వర్షానికి వర్షపు నీటితో కలిపి రసాయన జలాలను మైత్రి డ్రగ్స్ పరిశ్రమ యాజమాన్యం బయటకు వదిలింది. కెమికల్ జలాలతో వదలడంతో చుట్టుపక్కల ఉన్న పంట పూర్తిగా పాడయిపోయింది. పరిశ్రమను మూసివేయాలంటూ పరిశ్రమ గేటు ముందు రైతులు ధర్నాకు దిగారు. పిసిబి అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపించారు.

# రోడ్డు ప్రమాదంలో భార్య మృతి భర్తకు గాయాలు

వికారాబాద్

యాలాల్ మండలం కోకట్ మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగింది. కారు ...టీవీఎస్ ఎక్సెల్ బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. బైక్ పై ఉన్న కందెనెల్లి గ్రామానికి చెందిన దంపతులలో భార్య పల్లె పెద్దమ్మ (50)అక్కడికక్కడే మృతి చెందింది. భర్త అంతప్పకు గాయాలు అయ్యాయి.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

గోనెగండ్ల, ఆగస్టు 15

దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోనెగండ్ల మండల ప్రాజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు టి.నసురుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుకుంటూ ప్రజలందరూ దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన భారతదేశ చరిత్రలో అత్యంత ప్రాధాన్యమైన రోజు అయిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ వేదికపై మాట్లాడటం నాకు గొప్ప గౌరవం. 1947 ఆగస్టు 15న, దశాబ్దాల పాటు సాగిన బ్రిటిష్ వలస పాలన నుంచి మన దేశం విముక్తి పొందింది. ఈ రోజు మనకు కేవలం ఆనంద దినమే కాదు, అది స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకునే రోజు కూడా. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, రాణి లక్ష్మీబాయి వంటి మహనీయుల త్యాగమే మనకు ఈ స్వేచ్ఛను అందించిందని అన్నారు.

# భారత స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న మంత్రి ఆనం

తిరుపతితిరుపతి తారకరామా స్టేడియంలో 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్సీబాలి కళ్యాణ్ చక్రవర్తి ,స్థానిక శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు,ఎస్పీ హర్ష వర్దన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, మునిసిపల్ కమిషనర్ మౌర్య, డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# విశేష ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి

## -నేడు భారత మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయి వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )విశేష ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి. ఆయన డిసెంబర్ 25,1924 న గ్వాలియర్ లోని ఒక మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజపేయి. అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరఫున ప్రధాన మంత్రి పదవిని పొందిన మొదటి నాయకుడు. ఈయన బ్రహ్మచారి. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభ కు ఎన్నికైనారు. మధ్యలో 3వ మరియు 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్ సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికైనారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీ కి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996 లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998 లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999 లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, సర్వ శిక్షా అభియాన్ వంటి ముఖ్యమైన సంస్కరణలు ఆయన హయాంలో అమలు చేయబడ్డాయి. అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో కలిసి చారిత్రక దార్శనిక పత్రంపై పనిచేయడం ద్వారా, ఆయన అమెరికాతో సంబంధాలను మెరుగుపరిచారు. హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లాలని ఆర్‌ఎస్‌ఎస్ ఒత్తిడి చేస్తున్నప్పటికీ, వాజ్‌పేయి సంకీర్ణ పాలనపై దృష్టి సారించారు. తన పదవీకాలంలోనే భారత్ పోఖ్రాన్ అణు పరీక్షలను చేపట్టింది. 1999 కార్గిల్ యుద్ధంలో కూడా ఆయన తన దేశాన్ని విజయపథంలో నడిపించారు. ఢిల్లీ-లాహోర్ బస్సు సర్వీసును ప్రారంభించడం మరియు లాహోర్ డిక్లరేషన్‌పై సంతకం చేయడంతో పాటు, ఆయన పాకిస్తాన్‌తో శాంతి కార్యక్రమాలను కూడా ప్రారంభించారు.అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994 లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. ఆయన అనారోగ్య కారణాలవళ్ళ క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గానూ భారత ప్రభుత్వం డిసెంబర్ 24, 2014 లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25 ను సుపరిపాలనా దినం గా భారత ప్రభుత్వం ప్రకటించింది. వాజ్‌పేయికి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' మార్చి 27 2015 న ప్రదానం చేశారు. అనారోగ్యంతో పూర్తిగా మంచంపై ఉన్న వాజ్‌పేయికి భారత రత్న ప్రదానం చేయడానికి స్వయంగా రాష్ట్రపతే వాజ్‌పేయీ నివాసానికి తరలి వచ్చారు.ఈయన 93 సంవత్సరాల వయస్సులో ఆగస్టు 16, 2018 న తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందారు. వాజ్‌పేయి ఒక వివేకవంతమైన రాజకీయ నాయకుడిగా, నిస్వార్థ సామాజిక కార్యకర్తగా, శక్తివంతమైన వక్తగా, కవిగా మరియు సాహిత్యకారుడిగా ఎల్లప్పుడూ గుర్తుండిపోతారు.

# శాతవాహనలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఆగస్టు 15

)శాతవాహన విశ్వవిద్యాలయంలోని పరిపాలనా భవనంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ జాతీయ పతాకం ఎగరవేసి ఉద్యోగులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమాజాన్ని విద్యతోనే మార్చాలని, ఆ విద్యను అభ్యసించాలంటే విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని వాటి కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తాయని, విశ్వవిద్యాలయానికి అదనపు అవసరాల కొరకు అమెరికా యాత్ర చేపట్టానని తెలుపుతూ విశ్వవిద్యాలయ అభ్యున్నతి కొరకు శాతవాహన ఎడ్యుకేషన్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశామని దానికి అధ్యక్షులుగా ఉపకులపతి వ్యవహరిస్తారని విశ్వవిద్యాలయానికి మౌలిక, సాంకేతిక, ఆర్థిక అవసరాల కొరకు నిధులు సమకూరుస్తున్నామని, అవసరమైన సదుపాయాల కొరకు కూడా రెండు వారాలపాటు అమెరికాలోని ఏడు రాష్ట్రాలను పర్యటించనున్నట్టు తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచడానికి ప్రయత్నం చేద్దామని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, ఓ ఎస్ డి టు విసి డా.హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జయంతి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత, డా.మనోహర్, డా. శ్రీరంగ ప్రసాద్, ఆచార్య వరప్రసాద్ వివిధ విభాగాధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎగ్గమ్ గ్రామ రేషన్ డీలర్ సాక్కెర సునీత శేఖర్ కు ఉత్తమ అవార్డు



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (భారత శక్తి): నిర్మల్ జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు భైంసా మండలంలోని ఎగ్గమ్ గ్రామానికి చెందిన రేషన్ సక్కెర సునీత డీలర్‌కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రదానం చేయబడింది. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో కలెక్టర్ ఆమెను సన్మానించారు. సాధారణ ప్రజలకు నాణ్యమైన రేషన్ సరఫరా, వ్యవస్థాగత నిబద్ధత, పారదర్శకతతో కూడిన సేవలందించడం వంటి అంశాల్లో రేషన్ డీలర్ అనన్యమైన ప్రతిభ చూపించినట్టు అధికారులు తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన ధ్యేయమని అవార్డు స్వీకరించిన డీలర్ సునీత అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనను అభినందిస్తూ, తమ గ్రామానికి ఈ రకమైన గౌరవం లభించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భైంసా ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15(భారత శక్తి): భైంసా పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, సామాజిక, రాజకీయ, మత సంస్థల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు అర్పించి, పోలీసు విభాగం నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అజ్మీర సంకేత్ కుమార్ విద్యార్థులకు మాట్లాడుతూ, "భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ కాలంలో దేశం ఏం కోల్పోయింది, ఏం సాధించింది అనే విషయాన్ని మనం విశ్లేషించుకోవాలి. మరో 21 సంవత్సరాల తరువాత దేశం స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్సరాలు పూర్తిచేయనుంది. ఆ శతాబ్ది సందర్భంగా విద్యార్థులు భారతదేశాన్ని స్వర్ణిమ, స్వేచ్ఛా భారత్‌గా ప్రపంచానికి పరిచయం చేయాలి. విద్యలో ముందుకు సాగి దేశానికీ, తల్లిదండ్రులకూ గౌరవం తేవాలి" అని పిలుపునిచ్చారు. భైంసా ఏరియా హాస్పిటల్‌లో స్థానిక ఎమ్మెల్యే ముధోల్ రామ రావు పటేల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ తన కార్యాలయంలో, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్ మున్సిపల్ కార్యాలయంలో, తదితరులు తమ తమ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో కూడా ఘనంగా పతాకావిష్కరణలు జరిగాయి.

# గడ్డిఅన్నారం డివిజన్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం

### దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి వంతు అవసరం %-% కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..!

ఎల్ బీ నగర్, ఆగష్టు 15 (భారత శక్తి): గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండావందన కార్యక్రమాలు ఘనంగా, ఉత్సాహంతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది మహానీయులు, సంగాయులు, స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగాలకు మనం రుణపడి ఉన్నాము. ఈ రోజు మన అందరం వారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి, సమగ్రత కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ ప్రతి కాలనీకి వెళ్లి స్థానిక ప్రజలతో కలసి జాతీయ జెండా వందనం చేసి, పౌర సమాజంలో దేశభక్తి విలువలను పునరుద్ఘాటించారు. ఆయన మాట్లాడుతూ, స్థానిక సమస్యల పరిష్కారం కోసం, మౌలిక వసతుల అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ వేడుకల్లో డివిజన్ పరిధిలో వివిధ కాలనీలలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు, సభ్యులు,



యువత, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై హింద్" "వందే మాతరం" నినాదాలతో దేశభక్తి వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు.

# రోడ్డుపై చిరు వ్యాపారుడి దేశభక్తి, ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్ట్ 15(భారత శక్తి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా భైంసా రోడ్డు పక్కనే మైను ఫ్రూట్స్ పేరుతో చిరు పండ్ల వ్యాపారం నిర్వహిస్తున్న ఓ యువ వ్యాపారి దేశభక్తిని చాటుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించిన వ్యాపారి, పక్కనే పండ్ల బండిపై దేశభక్తిని ప్రతిబింబించే అలంకరణలు చేశారు.

స్థానికులు, చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యాపారి మాట్లాడుతూ, "దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్మరణకు ఇది చిన్న గుర్తు. దేశభక్తి పెద్దోళ్లకే పరిమితం కాదు. ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో దేశ సేవ చేయాలి," అని మైను చెప్పారు.

# ఆదిలాబాద్ జిల్లా లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 15: ఆదిలాబాద్ జిల్లాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వం తరఫున ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. పోలీస్ అధికారులు షబ్బీర్ అలీకి గౌరవ వందనంతో స్వాగతం పలికారు.

పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జండా ఎగరవేసి, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వాధికారులకు ప్రశంస పత్రాలు అందించారు. అనంతరం ఆయన ప్రసంగించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను రాబోయే కాలంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను సవివరంగా వివరించారు.



ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలి: జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 15 :స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్లో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని ఉద్యోగులను నిర్దేశించి కలెక్టర్ మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించాలన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఉద్యోగి పని చేయాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తదితర కార్యక్రమాల విజయవంతం అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలి అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో జిల్లాలో మెరుగైన ఫలితాల సాధన కోసం అధికారులు సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### ?జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్



వేములవాడ,ఆగస్టు15 (భారత శక్తి) : వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ జర్నలిస్టుల సమక్షంలో జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ భక్తితో జై జవాన్..జై కిసాన్..వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఫీ లు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితమే నేటి స్వతంత్ర దినోత్సవమని కొనియాడారు. దేశం కోసం పోరాడిన మహనీయులను త్యాగాలను గుర్తు చేస్తూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయులు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. దేశం కోసం పోరాడి అమరులైన లక్షలాదిమంది భారత అమరవీరులను స్మరించుకోవడం భారత దేశ పౌరునిగా మన అందరి బాధ్యతని పేర్కొన్నారు. మాతృభూమి స్వతంత్రం కోసం పోరాడిన మహనీయులు చిరస్మరణీయులని వారి అమరత్వాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్,టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్,జితేందర్ రావు, సీనియర్ పాత్రికేయులు రసూల్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలి, కొత్వాల్ శ్రీనివాస్,నేరెళ్ల కమలాకర్, చింతల తాడెం దేవరాజు,దబ్బేటి ప్రవీణ్, షేక్ రియాజ్,విష్ణు,సాయి,శ్రీకాంత్ జింక శ్రీధర్, కొడెం గంగాధర్,జబ్బార్, పంపరి నాగరాజు,బండి హరీష్, అజార్,ప్రసాద్,నయిమొద్దీన్, సంతోష్,ఇమ్రాన్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా ఎగరేసిన మల్ రెడ్డి రాంరెడ్డి




ఎల్బీనగర్, ఆగష్టు 15 (భారత శక్తి): భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డిఅన్నారం డివిజన్ దిల్సుఖ్ నగర్ లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి..భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గడ్డిఅన్నారం ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లలితా నగర్ కాలనీలో ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మల్‌రెడ్డి రాంరెడ్డి చొరవతో మెట్రో కింద ఇనుప రేలింగ్ తొలగించడంతో లలితా నగర్ కి మార్గం సులభమైందని, తద్వారా గడ్డిఅన్నారం ట్రేడ్ అసోసియేషన్ కి వ్యాపార కష్టాలు తీరాయన్నారు. ఇలాంటి నాయకులు అధికారంలో ఉంటేనే మాలాంటి సామాన్య ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇది పూర్తిగా ప్రజా ప్రభుత్వం, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు వారి సమస్యలు పరిష్కరించడమే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. రహదారుల అభివృద్ధిని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకుందని తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ రోడ్ల అభివృద్ధికి ప్రణాళిక రచించి, అమలు చేస్తున్నదని తెలిపారు.

## కొనసాగుతున్న అల్పపీడనం

విశాఖపట్నంపశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం దక్షిణ ఒడిస్సా ఉత్తర కొస్తా మీదుగా కొనసాగుతోందని విశాఖ వాతావరణ శాఖ అధికారి తెలిపారు. దీనికి ఉపరితల ఆవర్తనం ద్రోణి పశ్చిమ వాయువ్య దిశగా కొనసాగుతుందని, రుతుపవనాలు ప్రభావం, మరో అల్పపీడన ప్రభావం మూడు ద్రోణుల ప్రభావం కొనసాగుతోందని, దీని కారణంగా పలు ప్రాంతాల్లో ఆరు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు

# కలెక్టరేట్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (భారత శక్తి): కలెక్టరేట్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేసిన తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. జిల్లా అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నా. ఫైనాన్స్ కమిషనర్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన పలువురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. జిల్లా ప్రణాళిక శాఖ, జిల్లా పౌర సమాచార శాఖ ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్మల్ జిల్లాకు సంబంధించి మాసపత్రికను విడుదల చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. పలువురు పోలీసులకు సేవా పతకాలను అందజేశారు. అవార్డులు ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర



అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థినులకు పిలుపునిచ్చిన జాదవ్ రాజేష్ బాబు.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో., ఆగస్టు 15(భారత శక్తి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భైంసాలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ హైస్కూల్ స్కూల్ భైంసా ప్రాంగణంలో విద్యార్థినుల ప్రతిభను గౌరవించే ప్రత్యేక కార్యక్రమం జరిగింది. మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు గారి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని, పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 1వ, 2వ, 3వ ర్యాంకులు సాధించిన ముగ్గురు ప్రతిభావంతమైన విద్యార్థినులకు తలా ?10,000 నగదు బహుమతులు అందజేశారు.ప్రతిభకు ప్రోత్సాహం అందించడమే కాకుండా, విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ రాజేష్ బాబు గారు మాట్లాడుతూ ా "కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చదువుకొని విజయాలను అందుకోవాలి. సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని. జాదవ్ రాజేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థినులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఎల్ బీ నగర్, ఆగష్టు 15 (భారత శక్తి ):సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జెండా ఎగురవేసి, వందనాలు తెలిపి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ సంఘం సభ్యులు, కార్యవర్గ సభ్యులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## డెన్మార్క్ దేశంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలీ ఆగస్టు 15 (భారత శక్తి ) : డెన్మార్క్ దేశంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి, పోరుగు దేశంలో రెపరెపలాడిన మువ్వెనల జెండా దేశభక్తి చాటుకుంది, ఈ వేడుకల్లో భారతీయులు వేములవాడకు చెందిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ ప్రెసిడెంట్ ఉపేందర్, టెక్నికల్ మేనేజర్ పవన్ కుమార్ పబ్బ, అడ్వైజర్ బోర్డ్ మెంబర్ విశాలాపూర్ణిమ పబ్బ తో పలువురు ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

కరీంనగర్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్ క్లబ్ లోనూ జెండా ఎగురవేశారు.కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 15: 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్ర వారం నిర్వహించిన వేడుకలు, దేశభక్తి ఉత్సాహంతో, వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను ప్రజలకు చదివి వినిపించారు.వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా పంచాయతీ రాజ్, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ , డి ఆర్ డి ఓ ఆరోగ్య సంబంధిత పథకాలు, పోలీస్ శాఖ, మున్సిపల్, రెవిన్యూ శాఖల శకటాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు. పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ, మిషన్ భగీరథ, మెప్మా, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను మంత్రి , టీ జి ఐ ఐ సి చైర్మెన్,జిల్లా కలెక్టర్ , సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ సంచార విజ్ఞాన ప్రయోగశాల వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే హెూమ్ అఫైర్స్ విభాగం మొబైల్ ఫోరెన్సిక్స్ వ్యాన్, క్లూస్ టీమ్ వాహనాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### -హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి కొండా సురేఖ



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఆగష్టు15:79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం పరేడ్ వాహనంలో మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లకు వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, కవులు, కళాకారులకు మంత్రి సురేఖ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర వివరాల నివేదికను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చదివారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు జాతీయ భావాన్ని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. పలు దేశభక్తి గీతాలకు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో జిల్లా టాపర్లుగా నిలిచిన పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాలల విద్యార్థులకు పదివేల చొప్పున ఎనిమిది మంది విద్యార్థులకు 80 వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా విద్యాశాఖ అధికారులు అందజేశారు . విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం తో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఉత్తమ పనితీరుకుగాను ప్రశంసా పత్రాలను మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అందజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మహిళలు పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ చేనేత- టెస్కో, వ్యవసాయ, గృహ నిర్మాణ, మత్స్య, జిల్లా వైద్య ఆరోగ్య, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు వ్యవసాయ పరికరాలను ప్రదర్శించగా మంత్రి, కలెక్టర్, సిపి, వాటిని తిలకించారు. మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విదేశీ విద్య నిధి పథకం కింద ముగ్గురు విద్యార్థులకు విదేశీ విద్య, విమానయాన ఖర్చులు సహా రూ. 61.71 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా స్వాగతం పలికారు. 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధులను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, డిసిపి షేక్ సలీమా, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, జిల్లాకు చెందిన పలువురు స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, కళాకారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఆగష్టు 15:స్థానిక షైన్ హైస్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న జాతీయ పతకాన్ని ఎగురవేశారు అనంతరం మాట్లాడుతూ మన భారత దేశం గొప్పదని, పిల్లలందరూ కుల, మత బేధం లేకుండా సోదర భావం తో మెలగాలని, దేశ అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు.రాబోయే కాలానికి యువత పిల్లలే అని దేశ అభివృద్ధి వారి చేతుల్లోనే ఉందని అన్నారు.పిల్లలు ఎటువంటి వ్యసనాలకు లోనవద్దని, దేశ భక్తిని నర నరాల్లో నింపుకోవాలని అన్నారు.

అనంతరం పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, మన దేశం లో, భిన్న కులాలు, భిన్న జాతులు, భిన్న మతాలు ఉన్నాయని, అయినప్పటికి భారతీయులం అందరం కలిసి మెలిసి ఉంటామని, అందరం ఒక్కటే అని అన్నారు.ఈ కార్యక్రమం లో బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న , కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ ఎ.శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పి.నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొండపల్లిలో ఉపముఖ్యమంత్రి భట్టి పర్యటన

మైలవరంమైలవరం నియోజకవర్గం కొండపల్లిలోని ఏపీహెచ్ఎంఈఎల్ ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సందర్శించారు. ఇరు రాష్ట్రాల ప్రయోజనాల కోసం సంస్థను ఎలా సద్వినియోగం చేయాలో చర్చించారు. సంస్థ అభివృద్ధికి కన్సల్టెన్సీని నియమించి, స్థానిక పరిస్థితులపై నివేదిక తెప్పించుకుని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. థర్మల్ పవర్ స్టేషన్లకు అవసరమైన యంత్రాలు, మరమ్మత్తుల కోసం మార్పులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏపీహెచ్ఎంఈఎల్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు కొండపల్లిలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆయనకు శాలువా కప్పి, శ్రీవారి బొమ్మను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, వరద బాధితులకు సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. పునరావాస ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, మున్సివల్ కౌన్సిలర్లు, అధికారులతో పరిస్థితిని సమీక్షించారు.మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, వరద బాధితులకు సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. పునరావాస ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులతో పరిస్థితిని సమీక్షించారు.

## గడ్డెన్న వాగు ప్రాజెక్ట్ రెండు గేట్ల ఎత్తి వేత, నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (భారత శక్తి): మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడంతో గడ్డెన్న వాగు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడంతో రెండు గేట్లను ఎత్తివేశారు. ఎమ్మెల్యే పవా ర్ రామారావు పటేల్ స్విచ్ నొక్కి గేట్లు ఎత్తివేసి సుద్ద వాగు లోకి నీటిని వదిలారు. ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో 15 వేల క్యూసెక్కుల నీరు రాగా, 5 వేల క్యూసెక్కుల నీటిని సుద్దా వాగులోకి వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ వాగు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందిగా సూచించారు. ప్రాజెక్టు నిండడం సంతోషకరమన్నారు.

## వేములవాడ ప్రెస్ క్లబ్ నుండి ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం



వేములవాడ, ఆగస్టు 15 (భారత శక్తి) : వేములవాడ పట్టణానికి చెందిన, సిరిసిల్లలో టీవీ9 రిపోర్టర్‌గా విధులు నిర్వహించిన గర్దాస్ ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రసాద్ కుటుంబానికి రూ.44 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సహాయాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రఫీక్ మాట్లాడుతూ ఆపద సమయంలో తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడటం ప్రతి జర్నలిస్టు బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు జర్నలిస్టులందరూ సమైక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు భాస్కర్ రెడ్డి పాశం, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, విష్ణు, రియాజ్‌తో పాటు పలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## దేశ సేవకు పునరంకితం కావాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 15 (భారత శక్తి ) : దేశ సేవకు ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు,ఆర్.ఐలు, ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



పోరుమామిళ్ళ, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 15:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితి ఆధ్వర్యంలో తిరుపతి రెడ్డి కాలనీలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొని పిల్లలు పెద్దలు మిఠాయిలు తినడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ జాతీయ జెండాను ఎగురవేశారు . అనంతరం సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ పేదవారికి కూడు ,గూడు, దొరికినప్పుడే స్వాతంత్రం వచ్చిందని అన్నారు,. పాలకులు మారుతున్నప్పటికీ పేదవాడు పేదవాడుగా ధనవంతుడు ధనవంతుడుగా మారిపోతున్నారు తప్ప అందరం సమానం అనే ఇలాంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మాట్లాడకురానికే పనికొస్తుంది తప్ప ఆచరణలు మాత్రం ఎలాంటి ఉపయోగం లేదని వారు అన్నారు తిరుపతిరెడ్డి కాలనీవాసులు 11 సంవత్సరాలు నివాసం ఏర్పరుచుకుని ఇంటి పట్టా కోసం ఆఫీసులో వెంబడి ప్రదక్షిణలు చేయడం తప్ప ఏ ఒక్క అధికారి కూడా పేదలను పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పాలకులు ఆచరణలో పేదలను ఆదుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కోడూరు కేశవ, జాకోబ్, సఫా, వీరయ్య, విష్ణు, వీరవల్లి, బెల్లం బాషా, శ్రీనివాసులు, రంగాచారి, చాంద్ భాషా, వెంకటసుబ్బయ్య, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఐ. బి.వీరప్రసాద్‌కు ప్రతిష్టాత్మక పోలీస్ సేవా పతకం.



వేములవాడ, ఆగస్టు 15 (భారత శక్తి) : పోలీస్ శాఖలో అంకితభావంతో విశేష సేవలందించిన వేములవాడ పట్టణ సీఐ బి.వీరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక పోలీస్ సేవా పతకానికి ఎంపికయ్యారు. శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలో విశేషమైన సేవలు సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాష్టకమైన పోలీస్ సేవ పథకాలను జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సంయుక్తంగా ప్రశంస పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రజా భద్రత, శాంతి భద్రత పరిరక్షణలో ఆయన కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు. సేవా భావంతో తన కర్తవ్యాన్ని విధిగా నిర్వర్తించడం వలన ప్రభుత్వ విప్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం మరింత ఉత్తేజాన్ని కలిగించిందని పట్టణ సీఐ వీరప్రసాద్ అన్నారు.

# 25.50లక్షలు నిధులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమఠం

సీఎం సహాయక నిధి కింద 25,50,075/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మైదుకూరు నియోజవకవర్గాని కి చెందిన దాదాపు 12 బాధిత కుటుంబాలకు మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు శుక్రవారం పంద్రాగస్టు సందర్భంగా బాధితులకు నిధులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు అనేక మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద నిధులను మంజూరు చేయించి పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు భవిష్యత్తులో కూడా ఇంకా ఎవరికి అవసరమైన ముఖ్యమంత్రి సహాయక నిధి కింద నిధులను మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు ఎవరికైనా ఎక్కడైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మీ ఆరోగ్యం కోసం నేను అవసరమైతే ముఖ్యమంత్రితో కొట్లాడైనా నిధులను మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు మీ కోసమే తాను పనిచేస్తున్నానని మైదుకూరు నియోజకవర్గ ప్రజల కోసం తాను ఏమి చేయడానికి అయినా సిద్ధంగా ఉంటానని పుట్టాపర్కొన్నారు. మైదుకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందడుగులో ఉంచడమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## -16 వేల 153 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## - జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఆగస్టు 15:ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, స్వాతంత్ర్యం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాలు అందరికీ పంపిణీ చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పించిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయ లకు పెంచి, వానాకాలం పంటకు ఖమ్మం జిల్లాలో 3,37,898 మంది రైతుల ఖాతాలో 427 కోట్ల 38 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు. యాసంగి సీజన్ లో 34 వేల 305 మంది రైతుల వద్ద నుండి రూ.545 కోట్ల విలువ గల 23 లక్షల 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. మద్దుల పల్లిలో 19 కోట్ల 95 లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేశామని, ఖమ్మంలో 155 కోట్లతో మోడల్ మిర్చి మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 16 వేల 153 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు 4 కోట్ల 22 లక్షల 98 వేల 507 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల 198 కోట్ల 34 లక్షల 49 వేల రూపాయలను ఆదా చేశారని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో 2 లక్షల 29 వేల 34 కుటుంబాలు లబ్ది పొందినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 150 కోట్ల రూపాయల సబ్సీడి చెల్లించి 2 లక్షల 48 వేల 995 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం విద్యుత్ అంబులెన్స్ లను డివిజన్లలోఅందుబాటులో ఉంచామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజుల పాలెం గ్రామం, కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టాం. బోనకల్ మండలంలోని 22 గ్రామాలను సోలార్ విద్యుత్ సరఫరా చేసి సోలార్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో జిల్లాలోని 11 వేల 785 రైతులకు చెందిన 27 వేల 447 ఎకరాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద 35 వేల 645 మందికి 93 కోట్ల 50 లక్షల 82 వేల 840 రూపాయల వైద్య ఖర్చులను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రులు, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని, బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించామని, 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని, శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర ప్రాంతంలో ఎర్రుపాలెం, మధిర మండలాల్లో నాగార్జున సాగర్ జోన్ 3 లోని 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 3 లక్షల 28 వేల 853 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పించబడుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలో మంచు కొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు, 1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేసామని, మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కెనాల్ పనులు 107 కోట్ల 65 లక్షలతో మంజూరు చేసామని, మున్నేరు నది ఇరువైపులా 525 కోట్ల 36 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టామని డిప్యూటి సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో 9 లక్షల రూపాయలను ఖర్చు చేస్తూ జిల్లాలోని 248 ఉన్నత పాఠశాలల్లో 759 డిజిటల్ తరగతులను ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నా మని, జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 కోట్ల 96 లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులను చేపట్టామని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇప్పటి వరకు మహిళా సంఘాలకు 345 కోట్ల 21 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశామని, వడ్డీ లేని రుణాల పథకం క్రింద జిల్లాలో 19 వేల 27 మహిళా సంఘాలకు 37 కోట్ల 88 లక్షల రూపాయలు విడుదల చేశామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 215 క్లెయిమ్ లకు 2 కోట్ల 26 లక్షలు అందజేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 955 ప్రభుత్వ పాఠశాలల్లో 23 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 821 అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా మహిళా సంఘాల ద్వారా మహిళా మార్ట్, 64 స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇసుక రీచ్ ల నిర్వహణను మహిళా సంఘాల సభ్యులకు అప్పగించామని అన్నారు. ఇందిరా మహిళ డైయిరీ క్రింద 20 వేల స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో 40 వేల గేదెలను మంజూరు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని, మధిర నియోజకవర్గంలో 5 మండలాల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామని అన్నారు. 2025-26 సంవత్సరంలో నూతనంగా 7 గురు ఎస్సి విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద నిధులు మంజూరు చేశామని, 2025-26లో వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 18 లక్షల 38 వేల మొక్కలు నాటామని అన్నారు. సత్తుపల్లి పట్టణం లోని నీలాద్రి అర్బన్ పార్క్ లో సఫారీ వాహనాలు, పర్యావరణ అవగాహన లైబ్రరీ, బోటింగ్ ఏర్పాటు చేశామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 4 కోట్ల 25 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం నూతన టూరిజం పాలసీని ఆవిష్కరించిందని, జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేశామని, ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు, చిన్న పిల్లల ప్లే ఏరియా అభివృద్ధి చేశామని,జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ కు చర్యలు తీసుకున్నామని అన్నారు. అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు. దేశ భక్తి గేయాలపై ఖమ్మంలోని కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హై స్కూల్, హార్వెస్ట్ స్కూల్, న్యూ విజన్ హై స్కూల్, కేజీబీవీ చింతకాని, టేకులపల్లికి చెందిన టీజీఎస్. డబ్ల్యూఆర్ ఎస్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ముఖ్య అతిథి డిప్యూటీ సి.ఎం., జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం వన సంరక్షణ సమితి సభ్యులకు 9 లక్షల 20 వేల విలువ గల ఒక ట్రాక్టర్, 10 లక్షలు విలువ గల ఒక అశోక్ లే ల్యాండ్ దోస్త్ వాహనం డిప్యూటీ సి.ఎం. అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వైరా మండలం గండుగులపాడు గ్రామానికి చెందిన (19) మంది హమాలీ లబ్ధిదారులకు ఒక్కొక్కటి 47 వేల విలువ గల (19) మోటర్రైజ్డ్ హమాలీ రిక్షాలు మొత్తం 8.93 లక్షల విలువ గలవి వంద శాతం సబ్సిడీతో డిప్యూటీ సి.ఎం. అందజేశారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, గ్రామీణాభి వృద్ధి సంస్థ, అటవీ, స్త్రీ శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమం, నగరపాలక సంస్థ ద్వారా మెప్మా ఉత్పత్తులు, నీటి పారుదల, పశు సంవర్ధక శాఖలు, ఆర్టీసీ, హౌసింగ్, చేనేత జౌళి శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను డిప్యూటీ సీఎం పరిశీలించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి స్వాతంత్ర్య సంబురం, వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయం ప్రతి ఒక్క అధికారి పనిచేయాలి

## -కలెక్టర్ క్యాంపు, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఆగస్టు 15: వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం ఎంతో మంది త్యాగాలతో స్వాతంత్ర్యం సాధించుకున్నామని, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే



ధ్యేయంగా అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం జుబ్లీపురాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు కలెక్టర్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాగణంలోని గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేటి స్వాతంత్ర్య సంబురం వెలకట్టలేని వీరుల త్యాగాల రూపమని, అలుపెరుగని పోరాటాల ఫలితమని అన్నారు. బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి దేశ విముక్తి కోసం అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డిప్యూటీ జడ్పీ సీఈవో నాగ పద్మజ, పీఆర్ ఎస్ఇ వెంకటరెడ్డి, పీఆర్ డిఇ మహేష్ బాబు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకై ఉత్తమ పురస్కారాలు

తుగ్గలి:

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజలకు ఉత్తమమైన సేవలందించిన పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ కు, జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున లు జిల్లా అధికారులు మరియు జిల్లా మంత్రి చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. శుక్రవారం రోజున కర్నూలు నందు 79వ పంద్రాగస్టు వేడుకలలో భాగంగా ఉత్తమ సిఐ గా పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్ కు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న ఎన్.సి మల్లికార్జున కు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పత్తికొండ సర్కిల్ పరిధిలోని గల పోలీస్ అధికారులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ పులి శేఖర్ గౌడ్,ఎస్సై మల్లికార్జున లు మాట్లాడుతూ అందరు సహకారంతోనే ఈ అవార్డులు తమకు లభించాయని, తోటి పోలీస్ అధికారులకు, పాత్రికేయులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

============

# ప్రజా సంక్షేమమే

## ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సీతక్క

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 (భారతశక్తి) : ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామనిరాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ-శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క హాజరై త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వేడుకలకు విచ్చేసిన చిందం రాజా మల్లు స్వాతంత్ర సమరయోధునికి మంత్రి సన్మానించారు.ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు.డి ఆర్ డి ఏ ద్వారా మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలు 492 సంఘాలకు, 31 కోట్ల 50 లక్షల చెక్కును జిల్లా సమాఖ్య సభ్యులకు మంత్రి అందచేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చొప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవ పట్టు పరిశ్రమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, గృహ నిర్మాణ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు ఎస్పి సదానందం, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఎస్ ఎస్ టి యు వైస్ చాన్సలర్, గ్రంథాల సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేశ్,అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, జిల్లా లోని అన్ని కార్యాలయల సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం బోనమెత్తిన శివసత్తులు





ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 (భారతశక్తి): జిల్లాకేంద్రంలో శ్రావణ శుక్రవారం శివసత్తులు భారీ స్థాయిలో బోనం ఎత్తుకొని అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జక్కుల భవాని ఇంటి వద్ద ప్రత్యేక భోనాల పండుగ చేశారు. ఉదయం నుండి ఉపవాస దీక్ష చేస్తూ బోనాల పండుగ జరిపారు. శ్రావన మాస బోనాలకు బొట్టుపెట్టి ఆలంరించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో భాజా భజంత్రీల నడుమ వివర్స్ కాలనీ నుండి ములుగు పురవీధుల గుండా బోనంతో నృత్యాలు చేస్తూ పోషమ్మ తల్లి గుడికి బయలుదేరారు. నేడు నాలువగా శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ దేవికి అత్యంత ఇష్టమైన రోజు కావడం ఆమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పులిమేరలోకి దుష్టశక్తులు రాకుండా బొడ్రాయి (గ్రామ దేవతకు) పూజలు చేశారు. పట్టణ వాసులు, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో, ఆర్థిక, వ్యాపార లావాదేవీలతో అభివృద్ధి చెందుతూ చల్లగా ఉండేలా చూడు తల్లీ అంటూ పోషమ్మ అమ్మవారిని వేడుకున్నారు. సుమారు రెండు గంటల పాటు శివసత్తులు పూనకాలతో జాతీయ రహదారిపై బోనంతో నృత్యాలు చేస్తూ పోచమ్మ తల్లికి పసుపు, కుంకుమ, చీర, సారలతో పాటు కల్లు శాకం, జుంతు బలి ఇచ్చి బోనం మొక్కులు సమర్పించుకున్నారు.

సంస్కృతి, సాంప్రదాయానికి ప్రత్యేకగా శివసత్తుల బోనాలు కొనసాగాయి.నాలుగవ శ్రావణ శుక్రవారం లక్ష్మీ అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడం పోషమ్మ తల్లి బోనాలకు ప్రాధాన్యత చోటుచేసుకున్న రోజు కావడం వివిధ ప్రాంతాల నుంచి శివసత్తులు పోచమ్మ గుడి వద్దకు బారులు తీరారు. బోనాల పండుగ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షితులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జక్కుల భవాని చౌదరి శివశక్తి బోనం,ట్రాన్స్ జెండర్ రాష్ట్ర అధ్యక్షురాలు లెజెండ్ ఓరుగంటి లైలా మలకమ్మ,గొల్లల యాకమ్మ చౌదరి,కక్కు కల్పనమ్మ, ఎనగందుల మొగిలి చౌదరి,బాబు నర్సయ్య,బొచ్చు శంకర్ చౌదరి,పుల్లా శైలేంధర్ చౌదరి,కక్కెర్ల రేణుక చాముండి,నెల్లికట్టె రవేష్,అంతుకురి నర్సయ్య,బొల్లా చందు,క్యాతరాజు శశి,దున్నపోతుల వంశీ,కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

# ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వేములవాడ,ఆగస్టు15 (భారత శక్తి ):వేములడ పట్టణంలోని ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిప్పాపూర్ లోని అర్ఫా ఇ మజీద్ వద్ద ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.దేశ భక్తితో బోలో స్వతంత్ర భారత్ కి జై అంటూ నినాదాలు చేశారు. ఆనంతరం మహమ్మద్ అక్రమ్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితమే నేటి స్వతంత్ర దినోత్సవమని కొనియాడారు.దేశం కోసం పోరాడిన ఎందరో మహనీయుల త్యాగాలను గుర్తు చేస్తూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లకు ఘనంగా నివాళులర్పించారు. మన భారత దేశం కోసం పోరాడి అమరులైన భారత అమరవీరులను స్మరించుకోవడం మన అందరి బాధ్యతని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# వారిద్దరూ జట్టులో ఉండాల్సిందే.. అది గిల్‌కే మంచిది: రైనా

: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డేల భవితవ్యంపై ఎటూ తేలడం లేదు. వారిని జట్టులో కొనసాగిస్తారా? లేదా? అనేది బీసీసీఐ స్పష్టత ఇవ్వడం లేదు. స్టార్లను పక్కన పెట్టేందుకే మొగ్గు చూపిస్తుందనే వాదనలూ ఉన్నాయి. వచ్చే వన్డే ప్రపంచకప్‌లో ఆడి అప్పుడు రిటైర్‌మెంట్ తీసుకుంటారని ఫ్యాన్స్ చెబుతున్నారు. ఇప్పటికే టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో వారిద్దరూ వన్డేల్లో కొనసాగినంత కాలం ఆడించాలని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా తెలిపాడు. అప్పుడే భారత జట్టు వన్డే సెటప్‌లో కుదురుకోవడానికి కుర్రాళ్లకు కాస్త సమయం లభిస్తుందని పేర్కొన్నాడు.

“రోహిత్, విరాట్ కోహ్లీ అనుభవం జట్టుకు చాలా ముఖ్యం. జూనియర్లతో కలిసి సీనియర్లు తమ అనుభవాలను పంచుకోవాల్సిన అవసరం ఉంది. శుభ్‌మన్ గిల్ అద్భుతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అతడికి విరాట్, రోహిత్ వంటి ప్లేయర్ల మద్దతు అవసరం. ఛాంపియన్స్ ట్రోఫీని గెలిపించారు. వరల్డ్ కప్‌లను సొంతం చేసుకున్న జట్టులో సభ్యులు. విరాట్ ఇటీవలే ఐపీఎల్ టైటిల్‌నూ దక్కించుకున్నాడు. అందుకే, ఇలాంటి క్రికెటర్లు డ్రెస్సింగ్‌రూమ్‌లో కొత్త కుర్రాళ్లతో కలిసి ఉండాలి” అని రైనా వెల్లడించాడు.

సిరాజ్ ఉండాల్సిందే..

“మహ్మద్ సిరాజ్ అన్ని ఫార్మాట్లలో ఆడగలిగే సత్తా ఉన్న క్రికెటర్. అందుకే, మూడు ఫార్మాట్లలోనూ సిరాజ్‌కు చోటు ఇవ్వాలి. టెస్టుల్లోనే కాకుండా.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ ఆడించాలి. ఇటీవల జరిగిన టెస్టు సిరీస్‌లో ఏకంగా 187 ఓవర్లు వేశాడు. ఏమాత్రం ఇబ్బందిపడకుండా అన్ని టెస్టులూ ఆడేశాడు’’ అని రైనా వ్యాఖ్యానించాడు.



# నేను ఆ హ్యాట్రిక్ గురించి ఎక్కువగా మాట్లాడను: ఇర్ఫాన్ పఠాన్

: టీమ్ఇండియా ) మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ 2006లో కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదటి ఓవర్లోనే హ్యాట్రిక్ సాధించాడు. అప్పట్లో ఈ ఫీట్ సంచలనంగా నిలిచింది. క్రికెట్ అభిమానులు ఇప్పటికీ ఆ ప్రదర్శన గురించి మాట్లాడుకుంటారు. అయితే తన కెరీర్‌లో తాను మరిచిపోలేని ఘటన మాత్రం అది కాదని ఇర్ఫాన్ వివరించాడు. అద్భుతంగా స్వింగైన బంతులతో తాను సల్మాన్ బట్, యూనస్ ఖాన్, మహ్మద్ యూసుఫ్‌ను ఔట్ చేయడం అభిమానులను విస్మయానికి గురిచేసి ఉంటుందని, అతడు విశ్లేషించాడు. టీమ్ఇండియా విజయం సాధించిన ఇతర మ్యాచుల్లో.. తాను చేసిన ప్రదర్శనలే తనకు ఎక్కువ ఆనందాన్ని ఇచ్చాయని అతడు వివరించాడు.

‘పాకిస్థాన్ మీద సాధించిన ఆ హ్యాట్రిక్ నా ఫేవరెట్ కాదు. అందుకే నేను దాని గురించి మరీ ఎక్కువగా మాట్లాడను. దానికి బదులుగా నేను 2007లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ గురించి చాలా ఆనందంగా చెబుతాను. అలాగే నాకు 19 సంవత్సరాల వయసున్నప్పుడు 2004లో పాకిస్థాన్‌లో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసుకున్నాను. ఆ ప్రదర్శన ఇప్పటికీ నాకు గుర్తుంది. ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా పెర్త్ టెస్ట్‌లో.. ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’గా నిలిచాను. ఆ మ్యాచ్ గురించి కూడా నేను ఆనందంగా చెబుతాను. ఎందుకంటే మేం ఆ మ్యాచ్‌లో గెలిచాం కాబట్టి’ అని ఇర్ఫాన్ పఠాన్ వివరించాడు.

‘గెలిచిన మ్యాచ్‌లో మన ప్రదర్శన అద్భుతంగా ఉంటే.. దాని గురించి మాట్లాడటానికి ఆనందంగా ఉంటుంది. కానీ, నేను హ్యాట్రిక్ సాధించిన మ్యాచ్‌లో మేం విజయం సాధించలేకపోయాం. నేను సంధించిన ఆ బంతులు మాత్రం అద్భుతంగా స్వింగ్ అయ్యాయి. అందుకే అవి అభిమానులకు అంతగా నచ్చి ఉంటాయి’ అని పఠాన్ అన్నాడు.

# టీ20 కెప్టెన్‌గా గిల్‌ను చేయాలా? సూర్యనే కొనసాగించాలా?

ఆసియా కప్ మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈసారి టీ20 ఫార్మాట్‌లో ఆడనున్నారు. ఈ టోర్నీ కోసం టీమ్ఇండియా స్క్వాడ్ ఎంపిక ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కెప్టెన్సీ చర్చ మొదలైంది. ఇప్పటివరకు కెప్టెన్‌గా ఉన్న సూర్య కుమార్ యాదవ్‌ను తప్పించి.. శుభ్‌మన్ గిల్ ను సారథిగా నియమిస్తే బాగుంటుందని కొందరు మాజీలు అంటున్నారు. మరికొందరేమో సూర్య కుమార్ యాదవ్ నే కొనసాగిస్తే సరిపోతుందని చెబుతున్నారు. భారత జట్టు నాయకుడిగా ఎవరు ఉంటే బాగుంటుందో మీరు అంచనా వేయండి. మీ అభిప్రాయం కింది పోల్‌లో తెలియజేయండి.





# జమ్మూ 'క్లౌడ్ బరస్ట్' ఘటన.. 60కి చేరిన మరణాలు

**జమ్మూకశ్మీర్, ఆగష్టు 15 (భారత శక్తి) :** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుందని, మరో 100 మందికి గాయాలైనట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ఓ భాజపా నేత తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు.

## తండ్రిని కలిసేందుకు కుటుంబ సభ్యులతో వెళ్లిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి):** భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు అమెరికా వెళ్లనున్నారు. అక్కడి కళాశాలలో కుమారుడిని చేర్పించనున్నారు. ఈ మేరకు ఆమె 15 రోజులు అమెరికాలో పర్యటిస్తారు. ఈ నేపథ్యంలో తండ్రి కేసీఆర్‌ను కలిసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి కవిత ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. తన కుమారుడికి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకోనున్నట్లు సమాచారం. కవిత అమెరికా పర్యటనకు ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు ఇప్పటికే అనుమతించింది.

## ట్రంప్-పుతిన్ సమావేశం.. కనీవినీ ఎరుగని భద్రత!

* **ట్రంప్-పుతిన్ కీలక భేటీకి వేదికగా అలస్కా**
* **వారం రోజుల వ్యవధిలోనే హడావుడిగా ఏర్పాట్లు**
* **యాంకరేజ్‌కు పోటెత్తిన వందలాది మంది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు**
* **పర్యాటక సీజన్ కావడంతో హోటళ్లు, కార్లకు తీవ్ర కొరత**
* **ఒకరికి మించి ఒకరు.. అమెరికా-రష్యా ఏజెంట్ల మధ్య నువ్వానేనా అన్నట్టు ఏర్పాట్లు**

**అలస్కా, ఆగష్టు 15 (భారత శక్తి) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం జరగనున్న అత్యంత కీలక సమావేశానికి అలస్కాలోని యాంకరేజ్ నగరం వేదికైంది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఈ భేటీని ప్రకటించడంతో ఏర్పాట్ల కోసం అమెరికా అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. వందలాది మంది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, భద్రతా సిబ్బందితో యాంకరేజ్ నగరం ఒక శత్రు దుర్భేద్యమైన కోటలా మారిపోయింది. ప్రస్తుతం అలస్కాలో పర్యాటక సీజన్ కావడంతో ఈ ఏర్పాట్లు అధికారులకు పెను సవాలుగా మారాయి. నగరంలోని హోటళ్లన్నీ నిండిపోవడం, అద్దెకు కార్లు దొరక్కపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కార్గో విమానాల్లో ప్రత్యేక వాహనాలను, కమ్యూనికేషన్ పరికరాలను, వైద్య సామాగ్రిని యాంకరేజ్‌కు తరలిస్తున్నారు. వందలాది మంది ఏజెంట్లు, సిబ్బంది నగరంలో మోహరించారు. ఈ శిఖరాగ్ర సమావేశం యాంకరేజ్‌లోని అతిపెద్ద సైనిక స్థావరమైన "జాయింట్ బేస్ ఎల్మెన్‌డార్ఫ్ రిచర్డ్‌సన్"లో జరగనుంది. ఈ సైనిక స్థావరానికి పటిష్టమైన భద్రత, నియంత్రిత గగనతలం ఉండటంతో పాటు, ప్రజలకు ప్రవేశం లేకపోవడం భద్రతాపరంగా కలిసివచ్చే అంశమని అధికారులు భావిస్తున్నారు. "ఇది పర్యాటక సీజన్ కావడంతో హోటళ్లు, కార్లకు కొరత ఉంది. సమావేశాన్ని సైనిక స్థావరంలో నిర్వహించడం వల్ల చాలా సమస్యలు తీరాయి" అని అలస్కా గవర్నర్ మైక్ డన్లీవీ తెలిపారు. ఈ సమావేశంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత క్లిష్టంగా మారాయి. ఇద్దరు అగ్రనేతలకు వారి వారి దేశాల భద్రతా సిబ్బంది రక్షణగా ఉంటారు. అమెరికా గడ్డపై సమావేశం జరుగుతున్నందున, రష్యా భద్రతా సిబ్బందికి సమానంగా అమెరికా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఉంటారు. "ఒకరి తలుపు మరొకరు తెరవరు, ఒకరి వాహనంలో మరొకరు ప్రయాణించరు. సమావేశ గది బయట 10 మంది అమెరికన్ ఏజెంట్లు ఉంటే, మరోవైపు 10 మంది రష్యా ఏజెంట్లు ఉంటారు. ప్రతీ విషయంలోనూ గన్‌కు గన్, ఏజెంట్‌కు ఏజెంట్ అన్నట్లుగా సమానత్వం పాటిస్తారు" అని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఒక అధికారి వివరించారు. ఈ సమావేశం ఎంత హడావుడిగా ఖరారైందంటే, యాంకరేజ్‌కు చెందిన బ్యూ డిస్రో అనే ఒక రియల్టర్‌కు మొదట యూఎస్ సీక్రెట్ సర్వీస్ నుంచి, ఆ తర్వాత న్యూయార్క్‌లోని రష్యా కాన్సులేట్ నుంచి ఇళ్ల కోసం ఫోన్లు రావడం గమనార్హం. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా ఈ సమావేశం జరుగుతోందని, భూభాగాల మార్పిడి వంటి అంశాలు చర్చకు రావచ్చని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి పుతిన్ ఈ భేటీని ఉపయోగించుకోవాలని చూస్తున్నారు.

## పలు జిల్లాలకు ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షసూచన



**హైదరాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి) :** అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే వీలుందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంటూ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణశాఖ వెల్లడించింది.

## తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం.. హాజరైన సీఎం రేవంత్

**హైదరాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు.








## మాదాపూర్‌లో అక్రమ ఫెర్టిలిటీ కేంద్రాల గుట్టురట్టు

**మాదాపూర్, ఆగష్టు 15 (భారత శక్తి) :** హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్య కలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాల గుట్టు రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

## ఫామ్‌హౌస్‌లో సోదాలు.. పోలీసుల అదుపులో 51 మంది విదేశీయులు

**మొయినాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారంలోని ఓ ఫామ్ హౌస్‌లో పోలీసులు దాడులు నిర్వహించారు. ఫామ్‌హౌస్‌లో ఉగాండా, కెన్యాతోపాటు మరో రెండు ఆఫ్రికన్ దేశాలకు చెందిన 51 మందిని గుర్తించారు. అక్కడ జరిగిన పార్టీలో డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో సోదాలు నిర్వహించిన పోలీసులు వారందర్నీ అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. "ఉగాండాకు చెందిన మమాస్ అనే మహిళ పుట్టిన రోజు పార్టీ నిర్వహించింది. వీసా గడువు ముగిసినప్పటికీ ఆమె ఇక్కడ అక్రమంగా నివసిస్తోంది. ఇప్పటి వరకు 65 బీర్లు, 20 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నాం. ఇమిగ్రేషన్ అధికారులను పిలిపించి వీసాలు సరైనవేవో కాదో చెక్ చేస్తున్నాం. పట్టుబడిన 51 మందిలో 12 మంది విద్యార్థులు ఉన్నారు. ఇమ్మిగ్రేషన్ అధికారుల తనిఖీలు పూర్తయిన తర్వాత డ్రగ్స్ టెస్టులు నిర్వహిస్తాం" అని డీసీపీ వెల్లడించారు.



## కేసీఆర్, కేటీఆర్‌కు సైనికుడిగా పనిచేస్తా: మాజీ ఎమ్మెల్యే

**హైదరాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి):** 'సోషల్ మీడియాలో, టీవీ ఛానల్స్‌లో నాపై రూమర్స్ క్రియేట్ చేస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు పక్కదారి పట్టించేందుకు ఇలాంటి పుకార్లు లేపుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు వాటిని నమ్మొద్దు. బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు' అని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తానే గువ్వల బాలరాజును పంపినట్లు, మిగతా ఎమ్మెల్యేలను పంపిస్తానంటూ కథనాలు వస్తున్నాయని.. అవన్నీ తప్పుడు వార్తలే అని పేర్కొన్నారు. గతంలో వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు, ఎన్నో ఉన్నత పదవులు ఆశ చూపారని.. ప్రజల కోసం తాను



## తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





**హైదరాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి) :** తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి.

- ప్రభుత్వాలను ఖాతరు చెయ్యని ప్రైవేట్ విద్యా సంస్థలు..
- మరీ బరితెగించిపోతున్న ఇంజినీరింగ్ కాలేజీలు..
- ఈ ఏడాది ఫీజుల పెంపునకు నిరాకరించిన సర్కారు..
- పాత ఫీజులనే అమలు చేయాలని నిర్ణయం..
- రక రకాల పేర్లు పెడుతూ అధిక డబ్బులు వసూలు చేస్తున్న కాలేజీలు..
- బిల్డింగ్ ఫండ్, లైబ్రరీ ఫండ్ అంటూ తల్లి దండ్రులను పీక్కు తింటున్న వైనం..
- ఈ ఏడాది కొత్త ఫీజుల అధ్యయనానికి ప్రభుత్వం ఒక కమిటీ కూడా వేసినట్లు సమాచారం..
- కమిటీల నిర్ణయాన్ని, ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని కాలేజీ యాజమాన్యాలు.. !
- రాజకీయ పలుకుబడితో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న దుర్మార్గం..
- న్యాయపోరాటానికి సిద్ధమైన " "టి.ఎస్. టి.సి.ఇ.ఏ". తెలంగాణ టెక్నికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు కార్పొరేట్ విద్యా నియంత్రణ జే.ఏ.సీ.."




# విద్య పేరుతో దోపిడి..
# కాగితాలకే పరిమితమైన నియంత్రణ





**హైదరాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి) :** తెలంగాణలో ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిన విషయం విదితమే.. అది ఏమిటంటే ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపునకు ఈ ఏడాది సర్కారు నిరాకరించింది. ఇష్టారీతిన ఫీజుల పెంపు ప్రతిపాదనలపై ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. కొత్త ఫీజుల అధ్యయనానికి కమిటీ వేయాలని డిసైడ్ అయ్యారు. ఇప్పటికే ఫీజుల అంశంపై భేటీ అయిన టీఏఎఫ్ఆర్సీ తెలంగాణ అడ్మిషన్స్, ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఈ యేడాది పాత ఫీజులతోనే ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు.

కానీ ప్రభుత్వ ఫీజులను పక్కనబెడితే.. ఇతరత్రా రూపాన కాలేజీ యాజమాన్యాలు ఇబ్బడి ముబ్బడిగా దోచుకున్నాయని, దోచుకుంటూనే ఉన్నాయన్నది వాస్తవం..

ఈ ఏడాది ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం జులై మొదటి వారంలో ఎప్ సెట్ కౌన్సిలింగ్ జరిగిపోయింది.. ఈ నేపథ్యంలో ఫీజుల పెంపు అంశంపై కాలేజీల ప్రతిపాదనలంపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఫీజుల సవరణపై, ప్రతిపాదనల అధ్యయనానికి ఒక సబ్ కమిటీ వేయాలని నిర్ణయించారు. అప్పటివరకు పాత ఫీజులనే అమలు చేయాలని ఆదేశించారు. 2025 26 విద్యాసంవత్సరం నుంచి మూడేళ్లకు కొత్త ఫీజులను ఖరారు చేయాల్సి ఉంది. కానీ సీఎం ఆదేశాలతో కాలేజీల తీరు, 2016 నాటికి టాస్క్‌ఫోర్స్ నివేదికలు, ఫీజుల పెంపు ప్రతిపాదనలపై అధ్యయన కమిటీ వేయనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది.

ఇంజినీరింగ్ విద్యలో ప్రతి మూడేళ్లకోసారి ఫీజుల పెంపు ప్రక్రియ సాగుతోంది. కాలేజీల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు పెంచుకున్నా.. కొన్ని కాలేజీలు అత్యధిక ఫీజు పెంపు ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. దీంతో కాలేజీల్లో వసతులు, నిబంధనల అమలుపై నాటి టాస్క్ పూర్స్ నివేదికలు బయటపెట్టాలని సర్కారు ఆలోచన. దీంతో ఇప్పుడు కొన్ని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు కొత్త దారులు వెతుక్కున్నారు.. రాష్ట్రంలో మొత్తం 174 ఇంజినీరింగ్ కళాశాలలు ఉంటే అందులో 155 ప్రైవేట్ వే. వీటిలో ఇంకా నాలుగు కాలేజీలకు ఏఐసీటీయూ అనుమతులు రావాల్సి ఉందని తెలుస్తోంది..

మొత్తంగా ఫీజుల పెంపు తాత్కాలికంగా బ్రేక్ పడినా.. కౌన్సిలింగ్ సమయానికి అధ్యయనం పూర్తి అయ్యి ఉంటే స్వల్పంగా పెంచే అవకాశం లేకపోలేదు. అధ్యయనం ఆలస్యం అయితే ఈ ఏడాది పాత ఫీజులతోనే విద్యార్థుల చదువులు బయటపడనున్నాయి. అంటే వచ్చే ఏడాది నుంచి ఇంజినీరింగ్ ఫీజులు పెరుగుతాయన్నమాట.

అయితే ప్రభుత్వం నిర్ణయించే ఫీజులపై కాకుండా కాలేజీల యాజమాన్యాలు సరికొత్త మెనూలతో విద్యార్థులపై మోపే ఫీజుల భారాన్ని కూడా అరికట్టాలన్నది " కార్పొరేట్ విద్యా నియంత్రణ మండలి " డిమాండ్.. కాలేజీల యాజమాన్యాలు విధించే అసంబద్ధమైన ఇతర ఫీజులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.. అప్పుడే విద్యార్థుల తల్లి దండ్రుల మీద ఒత్తిడి తగ్గుతుంది.. పైగా గత మూడేళ్ళుగా ఫీజు రీ యంబర్స్ మెంట్ బకాయిలు పేరుకుపోయాయి.. ముందు వీటిని ప్రభుత్వం చెల్లించాలని కోరుతోంది.. దీనిపై ఇప్పటికే కొన్ని ప్రయివేట్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు కోర్టుకు వెళ్లి తమకు అనుకూలంగా ఉత్తర్వులు కూడా సాధించారని ఇంతకు ముందే మేము తెలియజేశాము.. కనుక ఈ బకాయిలు చెల్లించడంతో బాటు.. యాజమాన్యాల ఇతర అక్రమ ఫీజు వసూళ్లను కూడా అరికట్టాలి.. లేని పక్షంలో న్యాయ పోరాటం చేయడానికి కూడా వెనుకాడబోమని "టి.ఎస్.టి.సి.ఇ.ఏ"మరియు "కార్పొరేట్ విద్యా నియంత్రణ జే.ఏ.సీ" హెచ్చరిస్తోంది..

## రాష్ట్రంలో కొత్త చరిత్ర రాశాం..

**హైదరాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి) :** సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. '2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్ధాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది.

## దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'..

**ఢిల్లీ, ఆగష్టు 15 (భారత శక్తి) :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ రక్షణ రంగంలో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు 2035 నాటికి 'సుదర్శన చక్ర' పేరుతో ఒక అత్యాధునిక ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్టు ఎర్రకోట వేదికగా వెల్లడించారు. ఈ శక్తిమంతమైన సాంకేతిక రక్షణ కవచం దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు పూర్తి భద్రత కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు. శ్రీకృష్ణుడి ఆయుధమైన సుదర్శన చక్రం స్ఫూర్తితో ఈ మిషన్‌కు పేరు పెట్టినట్టు ప్రధాని తెలిపారు. ఇది భారత రక్షణ వ్యూహంలో ఒక సాహసోపేతమైన మార్పుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా, వచ్చే పదేళ్లలో దేశానికి ఒక పటిష్ఠమైన సుదర్శన చక్ర కవచాన్ని నిర్మించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. 2035 నాటికి ఈ జాతీయ భద్రతా కవచాన్ని విస్తరించి, బలోపేతం చేసి, ఆధునికీకరిస్తాం. ఇందుకోసం దేశం 'సుదర్శన చక్ర మిషన్'ను ప్రారంభిస్తుంది" అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మిషన్‌లో భాగంగా శత్రువుల దూకుడును అడ్డుకోవడమే కాకుండా, శక్తిమంతమైన ప్రతిదాడి చేసేందుకు వీలుగా కచ్చితమైన



లక్ష్యాలను ఛేదించే వ్యవస్థ, అత్యాధునిక ఆయుధ సంపత్తిని సమకూర్చుకోనున్నట్టు ఆయన వివరించారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలతో సహా దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన ప్రదేశాలన్నింటినీ ఈ జాతీయ భద్రతా కవచం కిందకు తీసుకువస్తామని తెలిపారు. గత పదేళ్లలో అభివృద్ధి చేసిన టెక్నాలజీతో 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్ల దాడులను భారత్ సమర్థవంతంగా నిలువరించిందని ప్రధాని గుర్తుచేశారు. యుద్ధ రంగంలో టెక్నాలజీ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, భారత సైనిక శక్తిని నిరంతరం మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం

**అమరావతి, ఆగష్టు 15 (భారత శక్తి) :** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళల కోసం ఈ కీలక పథకం నేటి నుంచి అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం ఉండవల్లి నుంచి తాడేపల్లి, కనకదుర్గ వారధి మీదుగా విజయవాడ బస్ టెర్మినల్ వరకు చంద్రబాబు, పవన్, లోకేశ్ బస్సులోనే వెళ్లారు. వీరితో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు ఇతర కూటమి నేతలు కూడా ఈ ప్రయాణంలో పాల్గొన్నారు. మహిళా ప్రయాణికులతో కలిసి ప్రయాణిస్తూ వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. సీఎం, మంత్రులు ప్రయాణిస్తున్న బస్సు వెళ్లే మార్గంలో మహిళలు పెద్ద సంఖ్యలో గుమిగూడి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దారి పొడవునా మంగళహారతులతో నీరాజనాలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు. 'థాంక్యూ సీఎం సర్' అంటూ నినాదాలతో తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నేతలు పలుచోట్ల బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీలలో ఒకటైన ఈ పథకాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా మహిళల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

## ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా?

**హైదరాబాద్, ఆగష్టు 15 (భారత శక్తి) :** హైదరాబాద్: ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా? అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. " ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది" అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.